శ్రీ

ప్రహ్లాద నాటకము

"ఆంధ్ర నాటక పితామహ" యను బిరుదువహించిన

ధర్మవరం రామకృష్ణమాచార్యులచేత

రచియింపఁబడి

డి. కె. కృష్ణమాచార్లు, వారి సహోదరుల వలనఁ

ప్రకటింపఁబడియె.

ఆరవ కూర్పు.

HYDERABAD-DN

బళ్ళారి

రమావిలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1927

All Rights Reserved for Publishig, Translating & Staging

[క్రయము రూ, 1-0-0]

All Rights Reserved.

This book is registered under the Copyright Act 1912. Copyright by D. K. Krishnamacharlu & Bros., Bellary. This book is fully protected by an Indian and foreign Copyright. No one will be permitted to reproduce this book in whole or in part or translate in into any other language or stage it without permission or offer it for sale. A substantial Copy of words, ideas contained herein constitutes an infringement of a Copyright and notice is hereby given that a suit will be filed in every case of infringement

ఈ పుస్తకము 1912-సం॥రం కాపీరైటు ఆక్టు ప్రకారం రిజిష్టరు చేయబడినది. బళ్ళారి డి. కె. కృష్ణమాచార్యులవారి తమ్ములు కాపీరైటు హక్కుదార్లు. ఈ పుస్తకము ఇండియా కాపీరైటు చేతను పరకీయమైన కాపీరైటు చేతను సురక్షిత మైనది. ఎవరుగాని ఈ పుస్తకము సంపూర్ణముగాగాని యొం డొక భాగముగాని తాము వేరు ప్రకటించుటకును, మరియొక భాషయందు భాషాంతరీకరించి క్రయమునకిచ్చుటకును, తాము ఉత్తరవులేకనే ప్రదర్శించుటకును హక్కు యివ్వబడదు. ఇందు గల పదములుగాని, భాగములుగాని, ఏమాత్రమయిన కాపీ చేసినయెడల అది కాపీరైటు నుల్లంఘించినట్లగును. అట్టివారు దావాకు పాత్రులగుదురు.

డి. కె. కృష్ణమాచార్యులు,

కాపీరైటు హక్కుదారుడు.

ఈనాటకమునందలి ముఖ్యపాత్రలు—తత్ప్రవేశస్థలములు.

పురుషులు.

హిరణ్యకశిపుఁడు—అం I రం 4, 5. అం II రం 1, 2, 4, 5. అం III రం 1, 2, 4 అం IV రం 2. అం V రం 1, 4.

ప్రహ్లాదుఁడు—అం II రం 4, 5. అం III రం 1, 2, 3, 4. అం IV రం 1, 2, 3, 4, 6. అం V రం 1, 2, 4.

ఇంద్రుఁడు—అం I రం 1, 2. అం II రం 2, 3. అం V రం 4.

బ్రహ్మ—అం I రం 3, 4. అం V రం 4.

నారదులు—అం I రం 2, 5. అం IV రం 1, 2. అం V రం 4.

బృహస్పతి—అం II రం 1, 3.

శుక్రాచార్యులు—అం III రం 1. అం IV రం 2, 3. అం V రం 4.

విష్ణువు—అం II రం 1, 3.

నృసింహమూర్తి—అం V రం 4.

కాలనాభుఁడు—అం IV రం 1, 2, 4.

అగ్ని—అం I రం 1. అం II రం 2.

యమ—అం I రం 1. అం II రం 3.

వరుణ—అం I రం 1. అం II రం 2.

బాలురు—అం III రం 3. అం IV రం 4, 5. అం V రం 3, 4.

స్త్రీలు.

లీలావతి—అం I రం 2, 5. అం II రం 4, 5. అం III రం 2, 4. అం IV రం 2. అం V రం 1.

లక్ష్మీదేవి—అం II రం 1, 4. అం V రం 4.

సరస్వతి—అం V రం 4.

అప్సరలు—అం I రం I అం II రం 2.

రాక్షసభటులు సేవకులు.

కథాసంగ్రహము.

ప్రథమాఙ్కము.

రం. 1. హిరణ్యకశిపుడు తపస్సుచేయుచు మృతిపొందెనని దంభదేవేంద్రునితో చెప్పుట.

రం. 2. దేవేంద్రుడు చెరపట్టియున్న లీలావతిని (హిరణ్యకశిపుని భార్య) నారదుడు పోషించుట.

రం. 3. హిరణ్యకశిపుని తపోగ్ని సత్యలోకమున బ్రహ్మకడకు వ్యాపించుట.

రం. 4. బ్రహ్మ హిరణ్యకశిపునికి వరములిచ్చుట.

...రాయలు ఆంధ్రభాషా...

రం. 5. నారదుడు లీలావతికి భక్త్యుపదేశము చేయుట హిరణ్యకశిపుని సమాగమము.

ద్వితీయాఙ్కము.

రం. 1. హిరణ్యకశిపుడు వైకుంఠములో నల్లకల్లోలము చేయుట.

రం. 2. హిరణ్యకశిపుడు దేవేంద్రుని పారదోలి స్వర్గముగైకొని తీవ్రమైన శాసనము లిచ్చుట.

రం. 3. ఇంద్ర బృహస్పతులు విష్ణువుతో మొరబెట్టుకొని వాగ్దానము గైకొనుట.

రం. 4. 2-3 సంవత్సరముల బాలుడైన ప్రహ్లాదుని లీలావతియాడించుట ప్రహ్లాదుని విష్ణుభక్తి.

తృతీయాఙ్కము.

రం. 1. 3-4 సంవత్సరములబాలుడైన ప్రహ్లాదునిహరిభక్తికి హిరణ్యకశిపుడాశ్చర్యపడి శుక్రాచార్యులతో నాలోచించుట.

రం. 2. 4-5 సంవత్సరముల వయస్సుగల ప్రహ్లాదుని భక్తి.

రం. 3. 6-7 సంవత్సరముల వయస్సుగల ప్రహ్లాదుడు పాఠశాలలో చదువుట. అతని మనోదార్ఢ్యమునకు చండామార్కులు ఆశ్చర్యపడుట.

రం. 4. లీలావతీ హిరణ్యకశిపులు ప్రహ్లాదునిరావించుట. ప్రహ్లాదుని వేదాంతము. హిరణ్యకశిపు నాగ్రహము. లీలావతిబోధ. ప్రహ్లాదుని కొండపైనుండి దిగువకుద్రోయుటకాజ్ఞకలుగుట. (దీర్ఘమైన, మనోహరమైన, రంగము).

చతుర్థాఙ్కము.

రం. 1. ప్రహ్లాదుని గిరిపతనము. నారదసమాగమము.

రం. 2. తనకు చావుగలిగెనని యెంచి పరితపించు తల్లిదండ్రుల ప్రహ్లాదుడు చేరుట. హిరణ్యకశిపు మహాగ్రహము. లీలావతి ద్వితీయోపదేశము, శుక్రుడు తానే ప్రహ్లాదునికి మంచివిద్య చెప్పుటకు పూనుట.

రం. 3. బడిబాలురకు ప్రహాదుడాచార్యుడగుట (భక్తిరసప్రధానరంగము).

రం. 4. ప్రహాదుని సముద్రమున ముంచ ప్రయత్నము. బాలుర కృతజ్ఞత.

రం. 5. బడిబుడుతలయాలోచన.

రం. 6. ప్రహాదుని పాములచే కఱపించుట.

పంచమాఙ్కము.

రం. 1. ప్రహాదుడు విషమును రసాయనమువలె త్రాగుట.

రం. 2. ప్రహాదుని నేనుగులతో ద్రొక్కించి యగ్నిలోవైచుట.

రం. 3. ప్రహాదశిష్యుల నిర్ధారము.

రం. 4. నృసింహావతారము. హిరణ్యకశిపు మరణము. ప్రహ్లాదునికభయము.

:: మంగళం. ::

Bellary. D. KRISHNAMA CHARLU,

Andhra Nataka Pithamaha,

Born 1853—Died 1912.

శ్రీ

ప్రహ్లాద నాటకము.

ప్రథమాఙ్కము - ప్రథమరంగము.

ఇంద్రసభ.

ప్రవేశము: ఇంద్ర-అగ్ని-యమ-వరుణ-నైరుతి.

ఇంద్ర—దిక్పాలవరులారా! రంభాదులిన్ని దినములయ్యె నదేలనో రాకయున్నారు. కార్యసాఫల్యము కలిగెనో లేదో తెలియకయున్నది.

అగ్ని—దేవేంద్రా! మనకేల యీయోచన? ఆహిరణ్యకసిపుఁ డెట్టి తపముఁజేసినను మనకేమికొదవ. వానివేల్ల మనము తడువుకొనవలయు? అంతప్రయత్నించి వాని తపస్సంతయు నిర్వహించి వరములఁబడసి నాకమేమైన నాక్రమింపవచ్చెనా? ఆయాదివిష్ణువు మనకు బాసటముగా నుండువఱకు మనకే కొదవఁగలుగనేరదు.

వరుణ—అటుకాదు. వానిసోదరుడు హిరణ్యాక్షుఁడు భూమినంతయు చాపకట్టగా [illegible]బట్టెగదా వానినిసంహరించుటకై యాదివిష్ణువొకయవతారము నెత్తవలసివచ్చె. వరాహరూపమునఁబూని సంహరింపవలసివచ్చె. వీడన్ననో తన సోదరుని చావువలనఁ గలిగిన పగఁబనిఁబూని ఘోరతపమొనర్చుచున్నాఁడు. గొప్ప వరములేవైన పొందెనా వాని నిర్జించుట యసాధ్యమగు.

యమ—అంతకువచ్చిన నామహావిష్ణు నింకొక యవతారమే యెత్తుగాక. అతడవశ్యము మము రక్షింపఁగలడు.

[ప్రవేశము: రంభ-మేనక-మొదలగువారు.]

ఇంద్ర—అప్సరోవతంసములారా! సాధించితిరా?

రంభ—దేవేంద్రా! సాధించుటయేమి! సాధించుటకంటె నెక్కువనైనది.

ఇంద్ర—అదియేమి? నీమాట యాశ్చర్యకరముగానున్నది.

రంభ—మాకేమియు శ్రమ యొసంగకయే యాహిరణ్యకశిపుఁడు మృతిబొందెను.

ఇంద్ర—ఏమి? ఏమి! తపమొనర్చువాఁడెట్లు మృతిబొందెను.

రంభ—మేము పోవుటకుముందే చచ్చియుండె.

ఇంద్ర—అదెట్లు తెలిసెను?

రంభ—చూచియే వచ్చియున్నారముగదా? కన్నులుమూతపడి యొడలుచల్లంబడి శవమై యుండెను. మొట్టమొదట నింకను తపమొనర్చుచున్నాఁడనితలంచి వానియెదుట నాట్యమును గానము నెంతో యొనర్చితిమి. ఒక్కింతైన తనువిప్పఁడయ్యె. శరీరమంతయు పుట్టలు పెట్టినట్లు మంటితో నిండి తలమాత్రము కన్పించుచుండెను. ఇంచుకైన చలనములేకయుండెను. కొన్నిదినములు భీతిల్లియుండి మేము దవ్వుదవ్వులనే సంవిధానములనొనర్చితిమి. ఏమియు కదలకున్నందున తుదకు ధైర్యమున వాని మోమంటితిమి. శవమునకున్న విధానమున చల్లనీళ్లుగల మృత్పాత్రయున్నట్లులుండె. శరీరము నిండియున్న మంటినిఁద్రవ్వి శరీరము నంతతాకితిమి. అదియు మంచుగడ్డపై చేయిపెట్టినట్లుండెను. పదిగడియలవఱకు నూపిరియున్నదాయని పరీక్షింప నించుకంతయుఁ గానరాదయ్యె. శవమునుంబాసి దానితో నేమిపనియని యిటువచ్చితిమి.

అనుబంధము I.

ఇంద్ర—వనితామణులారా! ఎంతసంతోషవార్తఁదెచ్చితిరి. అయిన నాకింకను సంశయ మొదవెడు. మృతిజెందినవాడైయున్నఁ గూర్చుని యెట్లుండె?

రంభ—అదియేమాశ్చర్యము? తపమొనర్చుచుండఁగా గాలికి నూరక శరీరముపై మన్నుపడి కంఠమువరకుఁ బూడునట్లొనర్చె. తరువాత మృతిజెందె. కూర్చుండియుండుట కేమభ్యంతరము? ప్రాణమున్న నూపిరియుండదా? నాడులాడవా? ముక్కున నావి యుండదే? ఒడలు వేడియుండదా?

వరుణ—దేవేంద్రా! తపోనిష్ఠులగువారు తపమొనర్చుచు మృతిఁజెందిన విధాన మిదివఱకు నెన్నఁడును వినము. ఇది కడుచిత్రముగానున్నది.

ఇంద్ర—మీరు చూచియే వచ్చియున్నారుగదా? ఇంకేటిసంశయము? మృతిజెందియుండెనా పరలోకమేకదా, చావకున్న నింకకొన్నినాళ్ళకైనఁ జావఁగలడు. ఎట్లును వార్త సంతోషజనకము. అప్సరోవతంసములారా! మీరు తెచ్చియున్న యీసంతోషవార్త వలన నాపరమానందముజనించె. ఇంకముందు కార్యముల యోచింపవలయు. దిక్పాలకులారా! ఆరాక్షసుని భార్యయగు లీలావతి యెన్నినాళ్లనుండియో గర్భము ధరించి పెంచుచున్నది. ఆపుట్టఁగలవాఁడెట్టి క్రూరాఘోరుఁడగునో? వాఁడు వృద్ధిజెందక మునుపే వాని సంహరించుటమేలు. నేఁ దండయాత్రవెడలి యారాక్షసునిపురము నాక్రమించి లీలావతినిఁ జెరవెట్టుకొనివచ్చి యీనూతనపురిని నిలిపెద. ఆమె ప్రసవించిన వెంటనే యాశిశువునుఁ జక్కాడెద. రంభాదులారా! పదీ! యీసంతోషకాలమున మీనాట్యమింత తిలకింతము.

(రంభాదులు నాట్యమొనర్తురు).

(అందఱు నిష్క్రమింతురు)

ప్రథమాఙ్కము-ద్వితీయరంగము.

అరణ్యము.

[ప్రవేశము: దేవేంద్రుఁడు-లీలావతి]

అనుబంధము 2.

లీలా — ఆహా! నన్నుఁగాపాడు పుణ్యాత్ము లెవ్వరును లేరే. ఈదురాత్ముఁడొనర్చు పరిభవమువలన ననుదప్పించు కరుణాకరుఁడు లేడే, హా! దైవమా! (ఇంద్రునిఁజూచి) దురాత్మా! నీకా దేవేంద్రపదము నెవ్వరొసంగిరి? అనదయై, యబలయై, యరక్షకయైయున్న యువతీమణిపై పౌరుషముఁజూపు క్రూరుఁడవు, నీవొకవీరుఁడవా? పందా! నాపతియున్న వేళ నీవు రావలసియుండెను. అప్పుడు నీవెట్లైన నిలుచుచుండెనేమో చూచియుందువు. అసంయుక్తపతికనైయున్న నన్ను నిర్బంధించు దౌరాత్మ్యమునకు నిన్నేమనవలయు?

ఇంద్ర — అమ్మా! లీలావతీదేవీ! నీకేమియు నే నపకారముగావింపను. నిను బాధింపను. నిను కన్నెత్తియైనఁజూడను. సముంచిత పతివ్రతాతిలకమవని నుతికెక్కియున్న నీకు హానొనర్చు దురాత్ముఁడుండునే? అయిన మమ్మెల్లర నెల్లవేళల బాధించుచుండిన నీపతి యంతరించియుండ నీగర్భమున నెట్టిక్రూరుఁడు పుట్టునోయను సంశయమున నీప్రసవము వఱకుమాత్రము నిన్నుఁ జెఱయందుంచెద.

లీలా — అయ్యో! దురాత్మా! నీకిట్టిదుర్బుద్ధియా? అపరాధమనుమాట యింతైన యెఱుఁగని కసిగందువును సంహరింప నెంచితివా? నీవనాథయువతుల బాధించు పందవనుటమాత్రమే కాదయ్యో. నోరెఱుఁగని శిశువుల వధింపనెంచు పాపాత్ముఁడవు సహితమగుదువే. ఛీ! నీప్రభవమేటికి? నీపురుషజన్మమేటికి?

[ప్రవేశము: నారదుఁడు.]

అనుబంధము 3.

ఇంద్ర — నారద ఋషులకు వందనము. ఎక్కడనుంచి విచ్చేయుట. (నమస్కరించును)

లీలా — (నమస్కరించి) మహాత్మా! ఋషితిలకా! నీవైన రక్షింపుము. చూడుము. ఈభీరుడన్యాయముగ నను జెఱపట్టియున్నాఁడు.

నారద — దేవేంద్రా! ఎవ్వరీతరుణీమణి?

ఇంద్ర — నారదా? నీవుచూడలేదా? దురాత్ముఁడగు హిరణ్యకశిపునిమహిషి. లీలావతి.

నారద—ఆమె యిక్కడి కెట్లువచ్చె?
ఇంద్ర—చెఱపట్టి నే దెచ్చితి.
నారద—అట్లయిన దేవేంద్రా! నినుఁబోలిన శూరులు లోకమునసుండరు. మహాశస్త్రసము పేతుఁడగు హిరణ్యకశిపుని మహాఘోరరణమున జయించి యతనిసతినిఁ జెఱ పట్టితివిఁగదా?
లీలా—ఋషితిలకమా! యుద్ధమా! నిరుద్ధమా. నీచాత్ముఁడు అసంయుక్తపతికనై యున్న నన్నన్యాయముగ నిర్బంధించె. నాపతి ఘోరతప మొనరించుచున్న వాఁడు. అతని కాలిధూళికైన శిరమునధరించు యోగ్యత యీపాపకర్మునకుఁగలదా?

అనుబంధము 4.

నారద—ఔనా? దేవేంద్రా! నీవాహిరణ్యకశిపుని యుద్ధభూమిని జయించలేదా?
ఇంద్ర—మునీంద్రా! తపమొనర్చుచు నాయసురుఁడట్లే మృతిజెందె.
నారద—అకటా! దేవనాథా! నీవిట్టి యవివేకివగుదువే. తపమొనర్చుచున్నవాఁడు మృతిజెందుట యెన్నఁడైనవింటివే! పోనీ, మృతిజెందెననియే యందము. ఈపతివ్రతాతిలకము నేలతెచ్చితివి? ఈమెపాతివ్రత్యమెంతని వర్ణింపవచ్చును.

సీ. కురులుమాత్రము దువ్వి కొప్పుపెట్టుఁగాని
తోరంపుఁబూసరుల్ దుఱుమఁబోదు
పాలుపారుకుంకుమ బొట్టుపెట్టుఁగాని
ముద్దుగాఁదిలకరేఖఁ దిద్దఁబోదు
పాటిగానెమ్మేనఁ బసుపుపూయుఁగాని
చందనాదికముల లందఁబోదు
పతికిసేమముఁగోరి వ్రతముసేయుఁగాని
శృంగారవని విహరించఁబోదు
తే.గీ. కంఠసూత్రము, తాళిబొట్టు, కమ్మలు, కడియంబు
లొక్కవన్నెచీరె లొక్కటిరెండు
[illegible]ము లేకాని విభవమొల్లదు తన
[illegible]తానికతన వెలదిసున్న ॥
ఇంద్ర—ఈమెగర్భమున నాయసురతేజ మెన్నినాళ్లుండియో పెరుగుచున్నది. ఇది పెట్టి [illegible] యనుభయమున, వానిపుట్టినప్పుడే నఱుకవలయునని దెచ్చితి.

నారద—అయ్యో! అయ్యో! ఇంతన్యాయమా! శిశుసంహరణమునకు నీవెట్లొడ్డి కొందువు? నీవొక్కప్పుడు దితిగర్భమునమున్న శిశువును సప్తఖండములుగా నొనర్చితివే ఫలమేమైన సమకూరెనా? అఖండములు సప్తమారుతములై పోలేదా? ఈశిశుసంహారణముద్యమించితివా? అదినీచేనగునా? నీపితామహునికైన సాధ్యమగునా? ఈసతిగర్భమున నున్నవాఁడెట్టివాఁడని యెంచితివి?

మ॥ అతినైర్మల్యముగల్గి వైష్ణవకిరీటాలంక్రియాయోగ్యమై
హతిదోషంబున వజ్రభేద్యతరమై యష్టాంగయోగాఢ్యమై
యితరాకల్పితరంధ్రమై సురుచిరమై యేతన్మహాదైత్యరా
ట్సతిగర్భాఖ్యఖనింజనించు శిశువజ్రంబద్రినిర్భేదనా॥

పురుషరత్నమగుఁగదా. అదిశుద్ధవజ్రము. మిక్కిలి నిర్మలమైనది. ఇంతైన కళంకము లేనిది. ఉత్తమబ్రాహ్మణజాతికంటె హెచ్చైనది. దోషమన్న నెఱుఁగనిది. అష్టాంగయోగముల నిండినది. ఎవరికేఁగాని రంధ్రమెఱుఁగుటకు సాధ్యముకానిది. ఏవజ్రమునకైనఁ దెగనిది. ఇంక మహాభాగవతులగు వైష్ణవ శిఖామణుల కిరీటము నలంకరింపఁదగిన వజ్రము. హో! హామ్మారక నీదారిని. ఇంతయజ్ఞానివని నిన్నెఱుఁగ.

ఇంద్ర—మహాత్మా! నీవలన సముచితధర్మము నేఁడువింటిని. నీమాట లేలకల్లలగు? ఈసతీమణి గర్భమునమున్న శిశువు విష్ణుభక్తుఁడగునని వచించితివిగాన నాశిశువుపై నాకేమియుఁ గార్పణ్యము గలుగదు.

మ॥ వనితారత్నము వైష్ణవాగ్రణిని గర్భంబందుఁదాల్చెనం
చును నీవింపుగఁ బల్కి ప్రోచితివె యీచోద్యంపువృత్తాంతముల్
విన సంతోషముగల్గె నీతరుణికిన్ విజ్ఞప్తి నేఁ జేసెదన్
ననుమన్నింపఁగ నీమదిన్ గొనకుమా నానేరముల్ నారదా॥

(లీలావతినిజూచి) సతీతిలకమా! నాయపరాధముల మన్నింపుము. నీమహాత్మ్యము నే నెఱుఁగనైతిని. నీవు వైష్ణవమాతవు కానున్నావఁట. కావున మాకెల్లరకు భజనీయవు. నాకానతిమ్ము (నారదునితో) ఋషితిలకా! అయిన నాహిరణ్యకశిపుఁడు మృతిఁ జెందెననుట కల్లయేయగునా?

నారద—కల్లయా? నేడో, రేపో తపస్సాఫల్యమున వరములఁబడసి మీకొంపల్లాల్ప రానున్నాఁడు.

మ॥ ఇదిగో తేఁపేతపఃప్రభావమున వాణీశానుమెప్పించి మీ
పదముల్గైకొననున్న వాఁడు బుధప్రత్యర్థిసామాన్యుఁడే
త్రిదశాధీశ్వర మీఁదెఱుంగక మదోద్రేకంబుతో నేఁడుత
త్సదతీరత్నము దెచ్చినాఁడవిటులన్ శోకింపనెంతేనియున్॥

ఇంద్ర—నారద! ఇట్లేల కఠినోక్తులాడెదవు? వాఁడువచ్చినా యవశ్యము రానిమ్ము. నావజ్రాయుధము రుచి వాఁడునింతచూడఁగలఁడు (లీలావతితో) పతివ్రతామతల్లికా! లెమ్ము. ఈవిమానము నారోహింపుము. నీయింట నిన్ను విడిచివచ్చెద.

నారద—ఇంద్రా! ఏమియువలదు. ఈతరుణీమణి నాయాశ్రమముననే యుండఁగలదు.

లీలా—ఋషితిలకామా! కడుపుణ్యముఁ గట్టికొంటివి. నే నీయాశ్రమముననేయుండెద. మనోహరవిధానమున నీవుగ్గడించు ధర్మములనెల్ల గ్రహించెద.

ఇంద్ర—మునీంద్రా! అట్లయిన భాగ్యము. (అని నారదునికి లీలావతికి నమస్కరించి నిష్క్రమించును.)

నారద—అమ్మాయీ! నాయాశ్రమమునెడకింకఁ బోవుదమురమ్ము. (నిష్క్రి)

ప్రథమాఙ్కము-తృతీయరంగము.

సత్యలోకము.

[ప్రవేశము: బ్రహ్మ-సనకుఁడు-సనందనుఁడు-సనత్కుమారుఁడు-ఋషులు మొదలగువారు.]

బ్రహ్మ—కుమారులారా! వింటిరా శివప్రభావము? ఆమహేశునింబోలిన దైవము వేఱొండుగలుగఁడు. అతఁడు భక్తావనుఁడు. కరుణాగుణభూషణుఁడు. అర్థపంపోషణుఁడు.

సనత్కు—జనకా! కర్ణామృతముగా నీవుగ్గడించిన యుమేశు మహాత్మ్యము మమ్మెంతయు నలరింపఁజేసె.

(లోపల నగ్నిప్రకాశము కనిపించును)

బ్రహ్మ—ఏమిది? ఎందోమంటయున్నట్లున్నది?

[ప్రవేశము: శీఘ్రగమనమున ఒకఋషి.]

ఋషి—విధాతా! సత్యలోకమంతయు నగ్నిచే దగ్ధంబగుచున్నది. ఏమిచిత్రమోకాని నాలుకలు క్రోయుచు మంటలు మండుచున్నది. మాకందఱకుఁ గాక దగులుచున్నది కాని యిండ్లు మేడలు మండిపోవున్నవి.

బ్రహ్మ—అదే! నా పీఠమును గాకఁగొనియున్నది.

సనక—అయ్యో! మాకును దగులుకొనియె.

ఋషి—కమలాసనా! ఈ మంట భూలోకమునుండి యింతవరకు నొక్కటేవిధముగ నున్నది.

బ్రహ్మ—అహా! తెలిసెను. నాపై మనసిడి యెన్నియేండ్లనుండియో మహాఘోర తప మొనర్చుచున్న హిరణ్యకశిపుడను రాక్షసేంద్రుని తపోగ్నియిది. ఇంకఁదడియరాదు.

ఋషి—విధాతా! వాడుక్రూరాసురుడే. ఏ వరములేకయే లోకములనెల్లఁ గాల్చుచుండెను వానికి నీవరములు లభించిన యింకడుగవలెనా?

బ్రహ్మ—ఇంకఁదడియరాదు. వాఁడెట్టివరములడిగిన నీఁదగినదే. పోయెద. నా వరముల వలన నిర్భయుఁడై వాడు క్రూరకృత్యములొనర్చినా నారాయణుఁడే యున్నవాఁడు.

ఋషులు—(ఎగురులాడుచు) విరించీ! పొమ్ము-పొమ్ము.

(యవనిక దిగజారును.)

ప్రథమాఙ్కము-తురీయరంగము.

హిరణ్యకశిపు తపోభూమి

పుట్టలో హిరణ్యకశిపుఁడుండును. తలపైమంట మండుచుండును.

[ప్రవేశము: ఆకాశమార్గమునుండి-హంసారూఢుడై-చతుర్ముఖుఁడు]

బ్రహ్మ—చాలింపుము. చాలింపుము. హిరణ్యకశిపూ! నీతపమ్ము మెచ్చితి. మెచ్చితి. కోరుము వలయువరముల. అయ్యో! ఇట్లశిక్షించి వంటెంచి ఘోరకీతి తపమొనర్చు వారలుండరే.

మత్తకోకిల. ఓసురారికులేంద్ర నీవలెనుగ్రమైన తపంబుఘుక్
జేసిచూపినవారు లేరికఁ జేయువారును లేరుగా
నీసమాధికి మెచ్చితి దయ్య నీయభీష్టములిత్తు నా
యాసమేటికి లెమ్ము లెమ్ము మహాత్మ కోరుము కోరికల్ ॥

తొలుదొల్త నీయప్పటిరూపు నీకొసంగెద. లెమ్ము లెమ్ము.

(అని కమండలోదకము పైఁజల్లును).

(హిరణ్యకశిపుఁడు స్వాకారముధరించి లేచి నమస్కరించును).

హిరణ్య—మహాత్మ! నేడుగదా సుదినము. నే ధన్యుడ. నే ధన్యుడ. (అని నుతించును).

సీ. కమలాసనవిధాత కంజగర్భమహాత్మ
నేనెంతవాఁడను నిను నుతింప
జగములెల్లసృజించి పొగడుగాంచియెసంగు
లోకేశుఁడవుగదా లోకవంద్య
పురుషమీఁగ స్వాయంభువుడవై జన్మించి
విభుతఁజెన్నారిన ప్రభుఁడవీవ
సర్వకారణుఁడవు సత్వరజస్తమో
గుణమయుండవు నీవగురువిలాస

తే. గీ. భక్తజనములపాలికల్పకమవీవ
యాపదుద్ధారకుండ వౌనజుఁడవీవ
నీకుఁజతురాననునకు వాణీధవునకు
నభవునకు నమస్కృతి శతంబాచరింతు॥

బ్రహ్మ—కుమారా! నీస్తవమునకు నే మెచ్చితి. వలయువరములడుగుము. ఒసంగెద.

హిరణ్య—మహాత్మా! కరుణాసముద్రుఁడవగు నీవు నను రక్షించి వరము లొసంగవచ్చుట నాయభీష్టము నెఱవేఱకపోవునా? రెండు మాటలలో నాకోర్కె విన్నవించెద. నా కమరత్వమును అజేయత్వము నొసంగుము.

బ్రహ్మ—కుమారా! ఇదిసాధ్యమా. అమరత్వ మొసంగుట కెవ్వరికి సామర్థ్యముకలదు. ఆసామర్థ్యము నాకేయున్న దేవాసురులు తమసంగ్రామమును మానకొనేల. క్షీరసాగర మథనప్రయత్న మేలని విష్ణువునకు కూర్మావతారముఁ గల్పింపనేల? సముద్రమునను పుత్ర పుత్రికోదయము గలుగనేలని శంకరుడు గరళకంఠుఁడనిపించుకొననేల. అంత యల్లకల్లోలము కలుగనేల? కావున దానిని మానుము. ఇట్లాడుట నీకేరాదని కాదు. నాకు సాధ్యము కాదనియే? వేఱువరము లెవ్వియైన నడుగుము.

హిరణ్య — భాషానాథా ! ఆవరములిచ్చుటకు నీకు సాధ్యములేదన్న నే నేమనగలను ? విపులనీతిగా నమగత్వము వలని ఫలమునకు సదృశమైనఫలము గలిగించు వరముల నే నడిగెద. కోపగింపకుము. నాకుపగటివేళనైన, రాత్రినైన, శుష్కాయుధమునైన, ఆర్ద్రాయుధమునైన, పంచజాతిక ప్రాణులచేనైన, మృగములచేనైన, మృగేతరముల చేనైన, నింటనైన, నింటివెలినైన అరణ్యమునైన, పర్వతమునైన, దరుగుల్మలతాదుల నైన. నరవానరులచేనైన, జగమున నిపుడుపుట్టి వెలయుచున్న యేప్రాణిచేనైన, నేపక్షివితానముచేనైన, ఉరగాదిసరీసృపములచేనైన, పిండజములచేనైన, అండజము లచేనైన, శిలాకంటకాదులచేనైన, నాకు మృతికలుగకుండ వరమిమ్ము.

సీ. పరమేష్ఠి నేకోరు వరములనెల్ల నీ
విచ్చెదనంటివే యీఁగదయ్యా
నీవుసృజించిన నిఖిల భూతములచే
నస్త్రాలచేత గేహంబులోన
బయటను భూమినిఁ బగలింట రాత్రిని
నగసురాసురమృగనాగముఖ్య
జీవులచేత నిర్జీవులచేతను నశియింపకుండ జన్మంబులందు

తే. గీ. నప్రతిద్వంద్వపౌరుష మఖిలలోక
పాలమహిమంబు సర్వాధిపత్యవైభ
వంబుచిరకీర్తి యసమ తేజంబుశక్తి
యింపుమీఱంగనొసఁగి మన్నింపుమయ్య!

బ్రహ్మ — ఇచ్చితిని. నీతనువమాషభేద్యము. అజంతుతరుచ్ఛేద్యము. నలోహాది విభేద్యము. నఖరాయుధభేద్యమగుగాక.

(యవనికదిగజారును)

—✽✽✽—

షష్ఠతరంగము-నారదమునియాశ్రమము.

[ప్రవేశము: లీలావతి, నారదుఁడు]

నారద—కుమారీ! వింటివా? కర్మబంధమోచనమగు నీయితిహాసము. ఇట్టి ముముక్షువులైన జీవులు తమయభీష్టములఁ బడయుదురు. జ్ఞానులగు వారికి కర్మావరోధము లేదు. అది లేకున్న జగమంతయు విష్ణుమయమనియు, జనులందఱు సహోదరప్రాయులనియు, బుద్ధిపొడము. జ్ఞానచక్షువుల నింతమాత్రము తిలకించిన జగమంతయు తనయందే యిమిడియున్నట్లు శరీరికి దోఁచు. జ్ఞానులకు కులము లేదు. జాతిలేదు. ఎవఁడుకాని నిష్కళంకపు వేదాంత జ్ఞానమునుబడసిన నతఁడు జగమునందుండు చర్యలన్నియు నిష్ప్రయోజనములని యెఱిఁగి జనులఁజూచి హసించు. జనసామాన్యమన్ననో, జ్ఞానియగు వాని నున్మత్తునివలె భావించు. జ్ఞాన మొసంగుటకును, భవబంధనముల దొలగించుటకును, శ్రీమన్నారాయణుండే కారణభూతుఁడు. అతని చరణయుగళ ధ్యానముగలవానికి లోకమంతయు నశ్వరమనియు ఆత్మమాత్ర మనశ్వరమనియు దోఁచుటయేగాక ఆపరమాత్ముని తేజమున తనయాత్మ తేజము లీనము కాఁగలదనియును ప్రత్యహ మెదురుచూచుచుండు. కూతురా! వైరాగ్యము కలుగుగాక, భక్తియే యుండుఁగాక, సాధుత్వమే యలవడుఁగాక, జ్ఞానమువలన శరీరికి గలుగు సుఖము వేఱొండువలన లభింపజాలదు.

(లీలావతి గుఱకపెట్టును).

నారద—ఆహా! ఏమాశ్చర్యమిది? ఈ తరుణి నిద్రించుచున్నది. మైమఱచియున్నది. ఇట్లుండియు నేఁజేయు నుపదేశమును నూఁకొట్టినధ్వని వినుపించుచున్నది. అది యావలను నేనుగుఱుతింపకుంటి. ఎవ్వరూఁకొట్టుచుందురు? (ప్రకాశముగా) వింటివి గదా జ్ఞానమువలని మహాత్మ్యము.

(లీలావతీ కడుపుననుండి వచ్చినట్లు ఊఁ అని ధ్వనివచ్చును).

నారద—(స్వగతము) ఆహా! ఇప్పుడు తెలిసె. ఇదియేమియై వచిత్రమనవలయు? నేఁ జర్చించు వేదాంతవిషయమంతయు గర్భముననున్న బాలుఁడూ కొట్టుచున్నాఁడు ప్రతిదినమును నిదేరీతి నే యాకర్ణించుచుండెఁగాబోలు. (ప్రకాశము.) భళిరే! ఇది యింతయొప్పునే? ఈబాలుఁడాగర్భవైష్ణవోత్తముఁడు కాఁగలడు. ఇట్టే యనవరతము శిశువునకు వేదాంతధర్మ శ్రవణముఁ గావించెద.

[ప్రవేశము: హిరణ్యకశిపుఁడు]

హిరణ్య—(నారదమునికి నమస్కరించి) నారదా! నీయుపకారము నేనెట్లు మఱువఁగలను, దేవేంద్రుఁడొనర్చిన దుడుకుతనమునంతయు నాపట్టణమున నెఱిఁగితి. నీకరుణాపాత్రతయు నీగర్భవాసమున మాలీలావతియుండుటయు నెఱిఁగితి నినుదర్శించుకొని నాకృతజ్ఞత విన్నవించుటకై నేనే—

లీలా—(దిగ్గునలేచి) నాథా! నాథా! ఎట్టిసుదినము? (అని పూర్ణాలింగన మొనర్చును)
నారద—(స్వగతము) చిరకాలమెడఁబాసియున్న మోహపూర్ణదంపతుల పరస్పరానురాగాలాపములకు నాయునికి యనభీప్సితాటంకము. నేఁబోయెద. (అనిపోవఁబోవ)
హిరణ్య—(నిలిపి) ఋషితిలకా! మాలీలావతి యనురాగవశమున మూర్ఛిల్లె. ఈతన్వికింతుపచారమొనరింపవలయు. (అనిలీలావతిని శయ్యపైఁబరుండబెట్టి శిశిరోపచారములఁజేయుచు) నారదా! ఈరమణీమణి కిట్టియాపద వచ్చుటకాదురాత్ముఁడగు నింద్రుఁడుగదా కారణము? వానిపని యింకదెలియఁగలదు. వాడింత కీడొనర్చినవాఁడైనను మాతమ్ముని నిష్కారణముగ వధించిన పాపమొనర్చిన విష్ణువు వానికంటె నాకపరాధమొనర్చినవాఁడగు. వలసినవరములనెల్ల విరించి వలనఁగైకొంటి నిరంకుశాధికారమున జగమునంతయు నాపాదాంగుష్ఠమ్ములోనిదిగా నొనర్తు.

ఉ॥ కీడనియెంచకింతతమకించి సతీమణిఁబట్టితెచ్చియు
న్నాఁడుగదా దురాత్ముఁడగు నాయిఁకవానినుపేక్షసేయఁజెం
డాడెద నేలరాచి తెగటార్చెదఁదీర్చెదఁనావిరోధముం
జూడుము మాసిచంద్ర బలసూదనుఁడెంతటిపాటుఁజెందునో॥

మొట్టమొదట వైకుంఠమునకుఁబోయి నారాయణుని కాలనలిపి చంపి తరువాత శచీతరుణి మంగళసూత్రముఁ ద్రెంపఁ బ్రయత్నింతు.
లీలా—(నిద్రలో) నాథా! ఇంక నెన్నిదినములు నీతపము? ఏల నన్నుఁజూడరావు?
హిరణ్య—నారదా! ఈ కాంతామణి కలవరించుచున్నది. విమానమయ్యెడ నేనిలిపియున్నవాఁడ. వేగరముపోయి పురముఁజేరెద. నీవును విచ్చేసి యాతిథ్యము స్వీకరింపవలయునని ప్రార్థించెద.
నారద—అసురకంఠీరవా! నీవిచ్చు నాతిథ్యములన్నియు నాకువచ్చెను. నాకుఁదపమునంతరాయమభీష్టముకాదు, కావున నన్నుమన్నింపుము. నీకుఁగలుగఁగల చిన్నకుమారుని ముచ్చటలుచూడ నింకొకసారివచ్చెదనంట లెమ్ము.

(యవనికదిగఁజాఱును).

—(ప్రథమాఙ్క సమాప్తము)—

శ్రీ

ప్రహ్లాద నాటకము.

ద్వితీయాఙ్కము - ప్రథమరంగము.

వైకుంఠము.

[(విష్ణువు, లక్ష్మియు, నున్నతాసనములపై,) పీతాంబర శంఖుచక్ర కిరీటాధారులై సారూప్యముక్తులు ప్రక్కనఋషులు, సామీప్యముక్తులు].

ముక్తులు—(విష్ణువును స్తుతిచేయుచుందురు)

(వెనుక మహాధ్వని)

ఋషులు—(భయమున) లక్ష్మీరమణా! వైకుంఠమున నిట్టిధ్వని నెన్నడును వినలేదుగదా? ఏమాశ్చర్యమిది?

విష్ణు—ఋషీశ్వరులారా! తెలిసెను. మొన్ననే వరాహరూపమున సంహరించిన హిరణ్యాక్షునవజన్ముడు హిరణ్యకశిపుడనువాడు అజ్జుని మెప్పించి పడయరానివరములం బడసి తనతమ్ముని జంపిన పగదీర్చుటకై నాపైవచ్చుచున్నాడు.

ముక్తుడు—జనార్దనా! వానికెంత కావరమనవలయు? నీచక్రప్రభావము నించుకంతయు సరకుగొనకవచ్చుచున్నవాడుగదా? నాకుసెలవిమ్ము. నేనిప్పుడపోయి వానినుక్కడించి వచ్చెద.

విష్ణు—కుమారా! ఇదిలగ్నకాదు. సమయమునుగాదు. బ్రహ్మయొసంగిన వరముల నాలోచింప నింకనుకొన్ని నాళ్లువాని మననిచ్చుటయేయుక్తము. వానికిప్పుడు మంచికాలము. మనకుసాధ్యుడుకాడు. కొన్నియేండ్లుకడచినపిదప తానేమడయగలడు. ముక్తులారా! నేనిప్పుడు వానికంటబడరాదు. పడితినా వాడవశ్యమునను జెనకు. నేసంహరింపనలసి వచ్చు. అదియుదభీష్టముగాదు.

అనుబంధము 5.

కావున నేసూక్ష్మరూపముధరించి యాదనుజునికి కంటబడకుండనీభంగివాని నాసారంధ్రముల నుశ్వాసమారుతమున దాగియుండెద. కాంతామణి! నీవెందుండగలవు.

లక్ష్మి—ప్రాణేశా! నన్నుడుగవలయునా? నీకెప్పుడు వానిసంహరింపరాదని మనసు గలిగెనో అప్పుడే వాడధిక పుణ్యాత్ముడయ్యె. నేను వానిపీటనేకొన్నినాళ్ళు వాసముండజేసెద.

[లోపల సమీపమున ఘోరధ్వని]

విష్ణు—ఇంకదడయుట యనుచితము. రమాసతీ! నేనుపోయెదను.

(అనిలక్ష్మితో నిష్క్రమించును)

[ప్రవేశము: హిరణ్యకశిపుడు పరివారముతో].

హిరణ్య—ఏడీ! యాదురాత్ముడు. వానినుక్కడంచెద. ప్రక్కచించెద.

ముక్తులు—అయ్యా! నేవిష్ణువుగాను. చూడుమా, నాయెదలక్ష్మిలేదు? (అనియొకడు శంఖుచక్రములందీసిపైచును. ఒకడుకిరీటమునుపాఱవేయును ఒకడు పీతాంబరము నూడదీయును.)

రాక్షసులు—(ముక్తుల నామములనాకి యురరు నెత్తులపైంగాళ్లుపెట్టి యెల్లికలాల్లనుం జేయుదురు).

హిరణ్య—రాక్షసోత్తములారా! ఈపందలతో మనకేమిపని! ఆదురాత్ముడు తప్పించుకొనియున్నవాడు. చరాచర ప్రపంచమంతయు వెదకినైన వానిబోనియ్యను. పోదమురండు వానిబట్టియుక్కడింతము.

(నిష్క్రమించును)

—:o:—

ద్వితీయాఙ్కము-ద్వితీయరంగము.

ఇంద్రసభ.

[ప్రవేశము: ఇంద్రాగ్నియమవరుణులు, ఇతర దిక్పాలురు, ఋషులు, అప్సరసలు, రంభ, ఊర్వశి, మేనక మొదలగువారు]

అప్సరసలు—(గానము చేయుదురు).

ఇంద్రుడు—అప్సరలారా! ఈనాడు మీగానముకడుంబ్రశంసనీయము [illegible]షమహోత్సాహమునంబాడితిరి. మిక్కిలి సంతసించితి.

(లోపల కోలాహలధ్వని)

ఇంద్రుడు—ఏమీ యీకాకలకలము?

[రాక్షససైన్యముతో హిరణ్యకశిపుఁడు]

(దేవసేనవారినడ్డగించును. రాక్షసులు దేవతలఁ బడఁద్రోయుదురు. ఇంద్రుఁడు. హా! హాయని యఱచును. హిరణ్యకశిపుఁడింద్రుని గిరీటముఁగాలదన్ని మెడఁబట్టి యున్నతాసనమునుండి క్రిందికీడ్చును. అప్సరసలు పరుగెత్తమన్న హిరణ్యకశిపుఁడు వారిని నిలువఁబెట్టును. హిరణ్యకశిపుఁడింద్రుని యాసనముపైఁగూర్చుండును).

శా॥ ఓరీ పాకవిరోధి నారమణి, గ్రూరోద్యోగినై పట్టితే
వేరాగర్భిణియైన కాంతయెడనా యీభంగి నీచాదయా
దూరాజ్ఞానవిహీన యస్వయుహరా, దుర్జాత దుశ్శీలనీ
వేరీతిన్ భరియింతువింకఁ జెపుమా యేనిచ్చ శిక్షావిధుల్.

ఓరీఇంద్రా! నీకు మూఁడుమార్గములు గలిగించెద. నాకత్యంత విధేయ సేవకుఁడవై నా చరణములాశ్రయించి యుందువా? కారాగృహమున నుందువా? కాకున్న నీభార్యతో నీపురివెలువడిపోయి యజ్ఞతనాముఁడవై యెందేని బడియుందువా? నీభార్యతో యని నేనంటిగదా? అందున నీయదృష్టముంచిదని నమ్ముము. కాకున్న నిరపరాధినియై భర్తృదండనలేకుండుట ననదయైయున్న. సాధ్వీశిరోమణిని చెఱఁబట్టియాఁడదివెట్టిఁ నీయట్టిపలువకు భార్యాసాంగత్యముఁగలిగింపకయే నీభార్యను చెఱవట్టవలసియుండె. ఐయినను కారుణ్యమున నాకార్యముమానితి. నీవేమందువు?

ఇంద్ర—ఇఁక నేమనగలను? నాభార్యతో వెడలిపోయెద.

హిరణ్యా—అయినఁబొమ్ము. దూషణా! వీనిఁగొనిపొమ్ము. వీనిభార్యను కట్టుగుడ్డలతో వీనివెంటఁబంపి పురముతొలగించిరమ్ము.

దూషణా—చిత్తము. (అని యింద్రునిఁ దోసికొనిపోవును).

హిరణ్యా—దిక్పాలకులారా! కూర్చుండుఁడు. మీకు రెండుమార్గములు గలిగించెద.

అగ్ని—ప్రభువా! మేమునింద్రుఁడు పోయినట్లే వెడలిపోయెదము.

హిరణ్యా—అదిగాదుసుఁడీ! ఆమార్గము మీకొనరించుటకు నేసమ్మతింపను. మీరు కారాగృహమున నుందురా లేక నేనిప్పుడు నియమింపబోవు దిక్పాలురకు దాసానుదాసులైయుండి వారును నేనుమఁ బంచినపని సేయుచుందురా?

అగ్ని—మహాప్రభూ! నీయిచ్చకువచ్చినట్లు జరుపుము. కారాగృహమునకు బొమ్మంటివా యిప్పుడేపోయెదము. లేక నీకువిధేయులుగా నుండుమంటివా యట్లేయొనర్చెదము. ఇంతకంటె మమ్ముఁబురివెడలుమంటివా యింకనుఁగృతజ్ఞులుగానుందుము.

హిరణ్య — ఇప్పుడామార్గమంగీకరింపను. ఇదే నాభ్రాతృజులు ముప్వురును నాభాగినే
యులేవురున్నారు. వారికి దిక్పాలురపదవుల నొసంగెద. వారిచేతిక్రింద వారుచెప్పిన
పనులొనర్చుచు మీరుకొన్నినాళ్లుండవలయు. మీరుతృప్తికరముగా మీకార్యముల
నెరవేర్చితిరా పిదప మీరు పురమువెడలిపోవ సెలవొసంగెద. మీరుమీకార్యములఁ
చక్కఁగ నెఱవేర్పరైతిరా మిమ్ముఁ జెఱసాలనుంచెద. మీరొనర్పవలసిన కార్యములఁ
గొన్నివచించెద. మీరు వినియుండవచ్చుఁగదా విష్ణువు నాతోనోడిపోవుట.
నాతమ్మునిఁ జంపిన పగదీరవానిఁ జెట్టునకు కట్టించి కశాఘాతములనే వానిసంహరింప
నెంచియుంటి. వాడుతప్పించుకొనియె. వైకుంఠమునంతయు నాక్రమించి యందున్న
వారినెల్ల నాచరణదాసులుగనొనర్చియే తెంచితి. విష్ణుఁడు లేఁడాయెఁగదా. ఇంద్రుఁడు
నిర్నాముఁడైయ్యెఁగదా మీరెల్లరు దాసులగైతిరి. ఇంకయజ్ఞాదులొనర్చువారందఱు
"నింద్రాయస్వాహా" విష్ణవేస్వాహా" "అగ్నయేస్వాహా" యని యీతీరున నుడువుట
కింకేమి కార్యము? నేనేయింద్రుఁడ. నేనేవిష్ణుఁడ. నేనేవిష్ణుశిరచ్ఛేదకుఁడ. నేనేయం
తయు. కావున నాహుతులిచ్చువేళ నన్నిచోట్లను "హిరణ్యకశిపవేస్వాహా" యని
నేనాజ్ఞయిడియున్నానని మీరందఱికిని నెఱుంగఁజేసి వారట్లాచరించులాగున నొనర్ప
వల్లయు. సంకల్పములు చెప్పువేళ "భగవదాజ్ఞయా భగవత్ప్రీత్యర్థం" యనుమాటల
వదలి, "హిరణ్యకశ్యపురాజ్ఞయా హిరణ్యకశిపు ప్రీత్యర్థం" మని నుడువునట్లొనర్ప
వలయు. అగ్నీ! నాపోషవర్గమున నున్న జంతుసంతానమునకు శీతబాధ లేమియు
లేకుండునట్లు నీవుకాచియుండవలయు. యెవ్వఁడైననొకఁడు నాప్రకృతిజనులలోని
వాఁడుశీతబాధచేయించకతుమ్మెనాచాలును. నిన్నీడ్చుకొనిపోయినీళ్ళలోఁద్రొక్కిం
చెద. యమా! నీయధికారము నీకేయుండనిమ్ము. మాకాలనాభుని యాజ్ఞతో నెల్ల
కార్యములుఁ జరుపుచుండుము. నావిధేయుల నామిత్రుల నన్నుస్మరించువారల పాప
విమర్శయేమియుఁ జేయక పుణ్యలోకమునందే యుంచుము. నైరుతీ! నీయధికారము
నైతము నీకేయుంచియున్నాను. అయిన మావజ్రదంతుని యనుమతితో నీకార్యభాగ
ములు నెఱవేర్చుచుండుము. వరుణా! నీవుచేయవలయుపనియిది. నాయాజ్ఞకులోఁ
బడిన యీలోకముల యందెందుగాని యతివృష్టి దోషముల గలుగనీయ్యక సకాలమున
వర్షింపించుచు సంవత్సరమునకు మూఁడుపంటలుగా భూములనెల్ల గలిగింపుము. ఎందు
గాని వానలేదనుమాట పుట్టునట్లొనర్చితివా నీకుంజరముతోడనే నినుద్రొక్కించెద.
హెచ్చరిక. సమీరా! నీకార్యమిది. ఏవేళ నాయేలుఁబడిగల లోకములవారెవరుగాని
యేవిధముగ నీవువీచుటను గోరినట్లు నీవు వీవవలయు. కర్షకులు తమభూముల కెరువు
దెచ్చుకొనుశ్రమ వారికిన్వగాదు. ఎక్కడనున్న యెరువును నీవే మోసికొనివచ్చి

యే భూమియందు యే వేళ కెంత కావలయునో యంతం బైచుచుండుము. ఇది చేయుటకుఁ దప్పితివా నినుపాములచేఁ గఱిపించెద. కుబేరా! ననుఁ జేరినవారి కెవరి కెంత ధనము కావలయునో యంతధనమిచ్చుచుండవలయు. నీనవనిధులపట్టినైనను మానె నా ప్రకృతి జనులలో నెవ్వరికిగాని దరిద్రుడని పేరుండరాదు. యిట్లాచరించుటకుఁ దప్పితివా నీకింత కుష్టజాడ్యము వచ్చునట్లొనర్చెద. అశ్వినీదేవతలతో నౌషధమిప్పించెద. మఱచితివా నైరుతీ! నీవు అశ్వినీదేవతలం బిలిపించి నా యాజ్ఞ వారికెఱింగింపుము. నా లోకమున నను భజించు నెవ్వరికిగాని యెట్టియామయముగాని రాకుండ వారుత్తరవాదిత్వము వహింపవలయునని వచింపుము. ఎవడుగాని యించుక తలనొప్పివలనైన బాధఁ జెందుట నే వింటినా? వారిమందులన్నియు పొడిచేసి నోటకుక్కిన కంష్టనించెదనని చాటింపుము ఈశాన్యా! ఏడీ యీశాన్యుడు? అప్పుడే పోయెంగాంబోలు. పోవనిమ్ము ఆభిక్షుకునితో నేమిపని? అతీతదిక్పాలవరులారా! మీరందఱు దినదినము నొకసారి నా చెంగట సేవకువచ్చి విద్యమాన విషయములన్నియు నాకు వచించుచుండవలయు. ఎవ్వరుగాని విష్ణుస్తుతి యొనర్చునట్లు మీ రెప్పుడైన వింటిరా నాకు జెప్పవలయు. వారి నే సంహారణము గావించెద. పొండింక మీకు సెలవిచ్చితి, అప్సరోవతంసములారా! మీ గాన నాట్య చాతుర్యములు దినదినమును నాకు వలనుపడిన వేళ వేచియుండి ప్రదర్శించుచుండవలయు; ఇందుకు దప్పిన మిమ్మెల్లర సముద్రమున ముంచునట్లొనర్చెద.

(యవనికపడును).

ద్వితీయాఙ్కము-తృతీయరంగము.

క్షీ ర వా రి ధి.

[ప్రవేశము: విష్ణు శేషశాయియై ప్రక్కనలక్ష్మి ఋషులు మఱియొక ప్రక్కనుండి బృహస్పతియు నింద్రుఁడును వచ్చెదరు.]

బృహస్పతి—దేవనాథా! కంటివే యీ క్షీరవారాశి. ఎంతకన్నులపండువొనరుచున్నది. అంతరంగములనుండి యెంతమనోహరముగ వాయువు విసరుచున్నది. ఈయనుకూల వాయువు మనకార్య సాఫల్యమునకు సూచకముగానున్నది. అదే యమ్మెడనే రమారమణుడు భోగీంద్రశయ్య నలంకరించియున్నాఁడు.

సీ॥ వనధినొంచినయప్డు తనుధరించినప్డు
గలుగువాఁడు తనంత వెలుగువాఁడు
కలువఁబట్టినరూపు చిలువమెట్టినయేపుఁ
గన్నవాఁడు విధాతఁ గన్నవాఁడు
గిరినిమోసినసత్తి కరినిఁగాఁచినబత్తిఁ
దనరువాఁడు గిరీశు నెనరువాఁడు
కరువలియెరసజ్జ మురువుతామరబొజ్జ
నెసఁగువాఁడు శుభంబు లొసగువాఁడు

తే. గీ. వాలుగలవాఁడల బిల్లువాల్లువాఁడు
మేలువాఁడిందిరకు జగ మేలువాఁడు
జాళువాసాలు వాఁడంఘ్రిజాలువాఁడు
డాలుగలవాఁడు తనమచ్చుడాలువాఁడు

(అని యిరువురును విష్ణువునకు నమస్కరింతురు.)

విష్ణువు—దేవగురువా! దేవనాథా! ఏమివచ్చియున్నారు?

ఇంద్రుఁడు—రమారమణా! సమస్తవిషయములు కరతలామలకముగా తెలియఁగల నీవు "ఏలవచ్చితిరని" మమ్మడిగిన మేమేమివచింపఁగలము? నీపోష్యవర్గముననున్న మాకెట్టి పరిభవము లెట్టిసంకటములు వచ్చినను నీప్రాపున పరాభవముదప్పి యున్నాళ్లుమంటిమి. ఇప్పుడు మాకైయున్న హిరణ్యకశిపునివలని పరిభవమింతయని వచింపఁజాలము. నేనొంటిగా సతీయుతుఁడనై యరణ్యవాస మొనర్చుచున్నవాఁడను. నాతోడి దిక్పాలుర దుఃఖమంటివా, దాని పరిమితిఁజెప్పఁజాలను. నాతో నీచరణసన్నిధికి వారెల్లరు రావలయునని యెంతయో కుతూహలముననున్నను వానిదాడికి జడిసి రాఁజాలరైరి. ఎవ్వరైన విష్ణుస్తవమొనర్చినవారి మట్టుబెట్టుటకు తనయొద్దకుఁగొని రావలయునని దిక్పాలుర కారక్కసుఁడాజ్ఞ యిచ్చియున్నాడఁట? ఇట్టివాని నుపేక్షించియుండుట మహాత్మా నీకుధర్మమా? నీవుమమ్ముఁ గాపాడకున్న మేమెవ్వరి శరణొందువారము.

అనుబంధము 6.

బృహస్పతి—దేవదేవా! నిర్జరులపైన నీకెల్లప్పుడున్న కరుణ నేఁడేలకొఱవడియె. నీవింత చేపట్టినవానికిఁ బ్రాభవము కలుగుఁగాక నీవుపేక్షించినవారు నిర్నామములై పోవరా? లెమ్ము. అనుగ్రహింపుము. ఆక్రూరాసురుని సంహరించి యమరులనెల్లఁ బాలింపుము. (అనినమస్కరింతురు)

విష్ణువు—మహేంద్రా! నిర్జరగురువులారా! లెండు. లెండు. మీరింత ననుఁ బ్రేరేపింప వలదు. ఆదుష్టదనుజుఁడొనరించు క్రూరకృత్యములనెల్ల నేనెఱిఁగియే యున్నవాఁడ. ఐన నిది యదనుగాదని యిప్పటి కూరకున్నవాఁడ. అంతయేల ఆదానవుఁడు నీయెడకు రాకమునుపు నావైకుంఠమునకేతెంచి యదమద మొనరించెను.

అనుబంధము 7.

ఇట్లయినను తాళుకొంటిని. నేనుసమయనిరీక్షణ మొనరించుచున్నాను. అచిరకాలముననే వానిసంహారము కాఁగలదు. మీరూఱడిల్లిపొండు. వానికిఁగలిగియున్న కుమారుఁడు ప్రహ్లాదుఁడున్నవాఁడుగదా. వాఁడే యాదైత్యునికి మృత్యువుఁ దెచ్చువాఁడు. యోచింపకుఁడు. పొండు.

ఇంద్ర—"సీ. దండంబు శార్ఙ్గకోదండోగ్రకాండ
ప్రకాండఖండిత దైత్యకాండ నీకు
బృహ— జోహారుమదగజ ద్రోహాహవగ్రాహ
గ్రాహచ్ఛిదావహోత్సాహ నీకు
ఇంద్ర— వందనం బరవింద మందిరాసుందర
తుందరోరస్థలాళింద నీకు
బృహ— జేజేహరాజాది రాజీవపూజా స
మాజోచితాంఘ్రి పంకేజ నీకు
ఇంద్ర—తే. గీ. బహునమస్కారములు చక్రపాణి నీకు
బృహ— నైకసాష్టాంగములు జగన్నాథ నీకు
ఇంద్ర— ప్రణుతిశతములు సురసార్వభౌమ నీకు
బృహ— నంతసేవాంజలులు సదానంద నీకు".

(నిష్క్రి)

ద్వితీయాంకము-తురీయరంగము,

హిరణ్యకశిపుని యిల్లు.

[ప్రహ్లాదుఁడు రెండేండ్లవాఁడై తొట్లయందు పండుకొనియుండును ప్రహ్లాదుని నాడించుకొనుచు లీలావతి.]

అనుబంధము 8

లీలా—(బాలునిముద్దాడి తొట్లయందుంచి)

అనుబంధము 9

(తొట్లంబండఁబెట్టి నిద్రపుచ్చి నిష్క్రమించును.)

[ప్రవేశము: హిరణ్యకశిపుఁడు]

హిరణ్య—అయ్యా! ప్రహ్లాదా! నిద్రించుచున్నావా? చిన్నపాపఁడ వెంతముద్దులాడవు. (ముద్దాడును)

ప్రహ్లాద—నారాయణ! నారాయణ!

హిరణ్య—హా! ఏమిది? ఇట్లు కలవరించుచున్నాఁడు? ఈరెండేండ్లబాలునికిఁ బ్రహ్లాదునకు నారాయణశబ్దమెట్లు బట్టువడెను? (లేపి, ఎత్తుకొని) కుమారా! ఏమంటివమ్మా?

ప్రహ్లాద—అమ్మా! అమ్మా!

హిరణ్య—అమ్మ వచ్చుచున్నది లెమ్ము. పిలిచెదను. నీవేమి భయపడితివా? ఇట్లు కలవరించితివి?

ప్రహ్లాద—ఊఁ!—ఊఁ!

హిరణ్య—ఏమి చూచితివయ్యా? ఎట్లు కనఁబడెను?

ప్రహ్లాద—ఏమి లేదే.

హిరణ్య—అయ్యా! నీవు కలఁగంటివో యెట్లో కాని యేదో యొక దుశ్శబ్దముఁ బలికితివి.

ప్రహ్లాద—ఏమంటిని?

హిరణ్య—ఏమో యంటి లెమ్ము. ఇప్పుడేల? కుమారా! ఒక్కమాట. నీ వెప్పుడైనఁ గలఁ గాంచి భీతిఁ జెందినపుడు నా పేరు "హిరణ్యకశిపు-హిరణ్యకశిపు" యని బల్కుము. వేరొక్కరి పేరెత్తకుము.

ప్రహ్లాద—ఊఁ—

హిరణ్య—అయ్యా! నీ వెప్పుడైన నారాయణశబ్దముఁ వినియున్నావా? లేక నీకెవ్వరైన చెప్పియున్నారా?

ప్రహ్లాద — నాకెవరు చెప్పలేదు. కొంతు పాటలు వచ్చును.

హిరణ్య — ఈ గండేడ్లె యీడునకే పాటలు నేర్చితివా? ఎంతగట్టివాడవు (ముద్దుపెట్టు కొని) ఏవీ యాపాటలు?

ప్రహ్లాద —

అనుబంధము 10

హిరణ్య — (స్వ) వీనిచందముగన్న నాకెంత కంటగించుచున్నది. వీనికిట్టిపాట లెవరు చెప్పియుందురు? (ప్ర) కుమారా! నాయన్నా! యిట్టిపాటలింక మఱచిపొమ్ము.

చ॥ తలఁపకుమన్న యీకరణిఁ దప్పగుపాటలు పాడకన్న వే
పలుకకుమన్న యీపలువపాపఁపుఁ బేరుల ముద్దుమాటలన్
బలుకకుమన్న నాబలముఁ జేబసి చచ్చిన వైరివర్గ నిల్
సలుపకుమన్న దుర్జనుని సన్నుతి నిన్ననరాద వేఁడెదన్॥

యివితప్పుడు పాటలు. మరియొక్క పాటపాడుము.

ప్రహ్లాద —

అనుబంధము 11

హిరణ్య — హా! హా! నేడేమి దుర్దినము! వీని తొక్కుపాటలకు సంతోషించవలయునా దుఃఖింపవలయునా? (ఆలింగనముచేసుకొని) అయ్యో! ఈపాటలింక పాడకుము. ఇంకొకసారి నాయెదుట ననకుము. ఎవరు చెప్పిరయ్యా! యీపాటలునీకు?

ప్రహ్లాద — ఓలులా,

హిరణ్య — అయిన నివి నీకెట్లుపట్టువడెను?

ప్రహ్లాద — అమ్మా! అమ్మా! (అనియేడ్చును.)

హిరణ్య — పోమరమ్ము మీయమ్మ యొద్దకు.

(నిష్క్రమణము)

ద్వితీయాంకము-పంచమరంగము.

హిరణ్యకశిపునగరు.

[లీలావతియొక్క ప్రక్కనహిరణ్యకశిపుఁడొక ప్రక్కనకూర్చుండియుండి]

హిరణ్య—తరుణీ! ఇదిరో నాదుఃఖము.

లీలా—పసిబిడ్డ, వాఁడేమెఱుఁగు? కొంచెముబుద్ధివచ్చిన నుపదేశింపవచ్చును.

హిరణ్య—నాకేమియుఁ దోచకున్నది.

(ఇరువురుపండుకొందురు).

[ప్రవేశము: 3-4 ఏండ్ల ప్రహ్లాదుఁడు.]

ప్రహ్లాద—అమ్మా! అమ్మా! నాకుఁ బాలిచ్చెదనంటివే? ఇయ్యవా? నిద్రపోయెదవా!

అనుబంధము 12

హిరణ్య—అయ్యో! ఏమిపాటపాడితివి?

ప్రహ్లాద—ఏమిపాడితిని?

హిరణ్య—ఏమోస్మరణయని యంటివే?

ప్రహ్లాద—ఓహో! అదియుండనీ. ఇదివినుము.

అనుబంధము 13

హిరణ్య—(బాలు నోరుమూసి మొత్తుకొనిపోవును).

—)(ద్వితీయాంకము సమాప్తము.)(—

ఆంధ్రభాషాని

శ్రీ

ప్రహ్లాద నాటకము.

తృతీయాఙ్కము-ప్రథమరంగము.

హిరణ్యకశిపునగరు. హిరణ్యకశిపుఁడుండును.

హిరణ్య-మా, డేడులబాలుఁడు వీనిచిత్రచరిత్రముఁజూచిన నాకేమియుఁదోచకున్నదిగదా. ఎందెందు నిట్టివైపరీత్యముండునే? ఇందుకేమనవలయు? అదురాత్ముఁడగు నారాయణునిస్మరణ యొకనాడును మానఁడు. చిన్నప్పటినుండి యఱువదియేండ్లవఱకు హరిభక్తిలో మునిఁగినవారికైన యిన్ని హరికీర్తనలువచ్చియుండవు. తోడిబాలురతో నాడుకొననైనబోఁడు. కూర్చుండియుండి యేమో తలచుకొన్నట్లు కాశము వైపునఁ జూచి "శ్రీహరీ"యని కన్నీరునించును. పడకపైఁబండుకొని ముద్దుమాటలాడుచు నట్టెకన్నుమూసుకొని మాటలాడక మాకు భయముకలిగించు నట్లొకగడియసేపూరకుండి "నారాయణా"యని యఱచును.

సీ. ఆకసంబుననేమొ యట్టె తాఁ దిలకించు
సరిమీరి యూరక సంతసించు
మనసార నెవరినో కనినట్టె వచియించు
"శౌరి"యనుచుఁ గన్ను నీరునించుఁ
బలుమాఱు హరినామములఁ బాడి నటియించు
నెగరాడి యూఱటనింత గాంచు
మనమాటలొకటియు విననిభంగిఁ జరించు
నలువార నూరక నవ్వునించు

తే. గీ. రాత్రియునుఁ బవలును జాగరమున నుంచు
నెఱిఁ బవలురాత్రిఁ గొన్నాళ్ళు నిద్రఁగాంచు
మేలినిద్రన దాటున మేలుకాంచు
సుకుని మాదిరిఁగాంచ నద్భుతమునించు॥

పలుకులు తొక్క పలుకులైనను పాటలుమాత్రము ప్రాకృత భాషచే నిండియుండును. ఎవ్వరు వీనికీపాటలఁ జెప్పియుందురు? వానిలోనొక్కటిగ్గైన నెందు నెవరునింతకు మందెక్కడను విననదికాదు. వీనికివి యెక్కడపట్టుపడియుండును? అదిగో వచ్చు చున్నాఁడు.

[ప్రవేశము: ప్రహ్లాదుఁడు పాడుచు తాళమువేసుకొనుచు]

అనుబంధము 14

హిరణ్య—(అలింగనముచేసుకొని ముద్దాడి) అయ్యా! నీముద్దుపాటలువిన్న మఱియొక సారి విన నపేక్షకలుగుచున్నదికాని వానిలోనియర్థము కడుదుష్టమైనది. ఆమాటనోట నైన నుడువరాదు. ఇట్టిపాటలెక్కడ నేర్చితివి? ఇంకవాని విడిచిపెట్టుము. నామాట వినుము. నీవట్టిపాటలు పాడుటవలన నాగ్రహ మొంది యెన్నిమాఱులో నిన్నుఁ గొట్టవలయునని యుంకించితిని. కాని నీముద్దుమోము చూచుటవలనను నీజిలిబిలిపలు కులువినుటవలనను దండింపలేకపోయితి. కుమారా! ఆదుష్టపు పాటలు చాలింపుము.

ప్రహ్లాద—పాటబాగున్నదయ్యా! స్వామికిఁజ్యోతిచేసి పాడుచున్నాను. ఇదివినుము.

అనుబంధము 15

హిరణ్య—(స్వ) నాగ్రహచారమున కేమనవలయు? ఏల యీచిన్నిపాపనికిట్టిదుర్బుద్ధి? వీనికిపాడుపాట లెట్లలవడియుండును? ఇదియెట్లుతప్పించవలయు? (ప్ర) కుమారా! నాచిన్నయన్నా! నాముద్దులయ్యా! నినువేడికొందు. ఈపాటలు వలవ దుడుగుము. మాయన్నవుగా? ఇంకొకసారి యిట్టిపాటలు పాడకుము.

ప్రహ్లాద—ఆపాటవద్దా! ఇంకొకపాటపాడెదను. (అని "జగములో" పాటపాడఁ నారంభింపఁగా)

హిరణ్య—(చెవులుమూసికొని ప్రహ్లాదునినోరుమూసి) వలదయ్యా! వలదయ్యా!! యీ పాటలు దీనియర్థము నీవెఱుగఁవు. ఆపాటలలో చెప్పఁబడినవాఁడుఁ కడుదురాత్ముఁడు. మన కులములో బుట్టినవారెవరును వానిపేరైనఁ దలఁపరాదు.

ప్రహ్లాద—(పైపాట మఱియొక్క చరణముపాడి నవ్వును).

హిరణ్య—ఓరీ సేవకా! (ప్రవేశము: సేవకుఁడు) నీవీక్షణముననఁబోయి యాచార్యుల వారి నిందు దయచేసి రమ్మనుము.

సేవం—చిత్తము.

హిరణ్య—ఇంకచెప్పవుగా ఆపాటలు?

ప్రహ్లాద—అదిపోనీ! వేఱొపాటచెప్పెదను.

[ప్రవేశము: శుక్రాచార్యుఁడు]

హిరణ్య—(నమస్కరించును).

శుక్ర—రాక్షసేంద్రా! ఏల నీసేవకుఁడు సంభ్రమమున ననుఁబిలుచుకొనివచ్చె.

హిరణ్య—గురుసత్తమా! నేనిదివఱకు నీతో వచించియుండలేదా యీప్రహ్లాదుని విచారము?

శుక్ర—ఓహో! వీనిహరికీర్తనల విషయమా? ఇప్పుడు వీనికెన్నియేండ్లు?

హిరణ్య—ఇంక నయిదుదినములకు నాల్గవయేడు పడనున్నది.

శుక్ర—పోనీ! ఇంక నొక్కసంవత్సరమేకదా. తరువాత వానికి సరియైనవిద్య చెప్పించితిమేని యీబుద్ధిజాడ్యము తానే కుదరఁగలదు.

హిరణ్య-ఆచార్యా! అదియట్లుండనిగాక. వీనినోట సాధారణముగా మూరారుకీర్తనలు నేవినియున్నాను. అదియెవరు రచియించినదియో తెలియకున్నది. దారుణభంగి నా యాజ్ఞకలిగియుండుటచే నారాష్ట్రములోనివారొక్కరును రచియించియుండరుగదా! ఇంక బాలునికన్ననోమాటలు వచ్చియు రాని విధానముగనున్నది. పాటలోని సాహిత్య మందమా ధీరరీతిరాజిల్లుచున్నది. ఈచిన్నపాపఁడు వానిరచియించియుండఁడుగదా! నీకివియెట్లుపట్టుపడెరాయని నేనడుగ నెందో వినియున్నాననిచెప్పె. వీఁడెక్కడ వినియుండును? కడుచిత్రముగానున్నది. ఆగేయముల రచనావిశేషము నద్భుతముగానున్నది. నూతనఫక్కి విలసిల్లుచున్నది. ఇదివిచిత్రచరిత్ర. నీవేమైన మాహింపగలవా?

శుక్ర—ఇదినాకునుఁ విచిత్రముగాఁ దోచుచున్నది. ఇప్పుడేల. వానియిచ్ఛ చొప్పునఁ బోనిమ్ము. ఐదవయేఁడుకానిమ్ము,

ప్రహ్లాద—("నాకన్నులారఁగాను" పాడుకొనుచుపోవును). (నిష్క్ర)

తృతీయాఙ్కము-ద్వితీయరంగము.

హిరణ్యకశిపు నగరు.

[నాల్గు సంవత్సరముల ప్రహ్లాదుఁడు పండుకొనియుండును. ప్రక్కన హిరణ్యకశిపుఁడు లీలావతియుందురు.]

లీలా—నాథా! ఇందుకేల యింతయోచింపవలయు? ఏమోపసివాఁడు ఎట్లెట్లోవానికి బుద్ధివోదమియున్నది. కొంచెము బుద్ధిగలిగినపిదప నాపిచ్చితీఱునుఁడు నా?

హిరణ్య—అదికాదు. నాకుఁగల యాశ్చర్యమేమన్న నెందెందును నేను వినని కీర్తనలు పాడుచున్నాఁడే యనియే నాయాశ్చర్యము? వీనికవియెట్లువచ్చియున్నవి?

లీలా—ఔను: అదినాకునుఁ జిత్రముగానే తోఁచుచున్నది.

ప్రహ్లాద—(నిద్రలో) రమారమణా! ఇప్పుడునాకెంత యానందముగానున్నవి?

హిరణ్య—చూచితివే! లీలావతీ! కలయందును కలవరించుచున్నాఁడు. వీనికేమికనుపించుచుండవచ్చును? నేను జయింపఁబోయియుండిన కాలమున కానరాకున్న విష్ణువు మృతిజెందియుండ వీనికి భూతమై పట్టియుండునా? వాని జూచినట్లేమాడలాడుచున్నాఁడే.

ప్రహ్లాద—(నిద్రలోనుండి లేచి యట్లే కన్నులుమూసికొని పాటపాడును).

అనుబంధము 16.

హిరణ్య—చూచితే తలోదరీ! వీనికి జాడ్యము మించిపోవుచువచ్చె. అదియట్లుండ నింత మనోహర గీతము వీనికెటులబ్బె?

లీలా—ఈపాట నేనెక్కడనో వినియున్నాను. (జ్ఞాపకముఁజేసుకొనుట నభినయించి) ఆహా! తెలిసెను. నేనా నారదఋషి యాశ్రమమందుండు కాలమున నామునీంద్రుఁడీ పాటలోనిపల్లవి యని నట్లును జ్ఞాపకమునకువచ్చె.

హిరణ్య—అది వీనికెట్లలవడియుండును. భూతవికిత్సకుల రావించి చికిత్సచేయించినఁగాని నాకూఱటగలుగదు.

లీలా—కానిమ్ము. (అని ప్రహ్లాదుని నాలింగనముఁజేసికొని) బాలకా! ఎమిట్లు పిచ్చిపట్టిన చందమునఁ జేసెదవు? నీనిద్రయేమి! వీపాటయేమి అయ్యో! నీకెట్లుకనుపించుచున్నది?

అ. వె. అన్నయిందు రారచిన్న పాపఁడరార
నీవిధంబు వెలుఁగు నించుమాకు
నిద్రపోవుటేమి నీపాటయేమినీ
కరణియేమి యెట్లుకానిపించె.

ప్రహ్లాద—("మానసంబున" అనుపాట ఒకపల్లవియని) ఈపాటపాడితిన్నా?
లీలా—అదికాదు. వేఱొక్కటి.
ప్రహ్లాద—అయిన నీపాటవినుము. ఎంతబాగుగాయున్నదో? (అని మఱియొకపాట పాడును)

అనుబంధము 17

హిరణ్య—ఇదిభూతవిధియే. కుమారా! ఈపాటలన్నింటిని మఱచిపొమ్ము.
ప్రహ్లాద—మఱచుటయన్న నేమి?
హిరణ్య—అవిలేవనియు, లేక నీ వెఱుఁగవనియు లేక నీకురావనియు ననుకొనుట.
ప్రహ్లాద—అయ్యా! వున్నవిలేవని యెట్లనుకొందు? వచ్చినవిరావని యెట్లనుకొందు?
హిరణ్య—కుమారా! అవియింక ననుకొనుము. అవిపాడితివేని నినుగొట్టెదనుసుమా?
ప్రహ్లాద—(ఏడ్పుట నభినయించి) ఏలకొట్టెదవయ్యా! నేనేమి చేసితిని?
హిరణ్య—(ప్రహ్లాదునాలింగనముచేసుకొని) ఏడ్వకుమా మాయన్నా! ఏడ్వకుము! నీయట్టి బంగారుకొండను నేనుకొట్టుదునా? ఊరక యట్లంటిగాక, నిన్నేమియుకొట్టను. ఇంక కొన్నిమాసములలో నీకైదవయేడు పడఁగలదు. అప్పుడొజ్జలవద్దపంపి నీకుమంచి విద్యఁజెప్పించెదను. అప్పుడివియన్నియు మఱచిపోఁగలవు. ఏడ్వకుము (అని ముద్దాడును).

(నిష్క్రమి)

తృతీయాంకము-తృతీయరంగము.

పాఠశాల

[ప్రవేశము: బాలుర, ప్రహ్లాదుఁడు చండుఁడు, అమర్కుఁడు]

చండుఁడు—ప్రహ్లాదా? నే చెప్పినట్లేలచెప్పవు? నీతండ్రియే యిప్పుడు జగత్కర్తయు జగత్పాలకుఁడునైయున్నాడు. కావున నతనిని స్మరించియే ముందు విద్యనభ్యసింప వలయు. అనుము. "ఓం హిరణ్యకశిప వేనమః".
ప్రహ్లాద—అయ్యా! అన్నియుఁ దెలిసిన నీవేయిట్లాడిన నెట్లు? నాతండ్రి జగత్కర్తయు జగత్పాలకుఁడునవునా? అతడు నాకు కర్తయగుటచే నతనికాళ్ళంటి జోరచేతుఁ గాక విద్యకై ముందుముందతని నుతించుట సరియా? "ఓన్నమో నారాయణాయ" యనియే నేస్మరించెద.

చండ — ఆమాటకూయకుము నీతండ్రి నిను జంపిపైచును. ముందుపాఠములు కానిమ్ము.
(అని పాఠముఁజెప్పును గురువు చెప్పినట్లు పఠించును).

చండ — ఇప్పుడైన నను. "ఓం హిరణ్యకశిపవేనమః.

ప్రహ్లాద — "ఓం నమోనారాయణాయనమః".

అమర్క — (ప్రహ్లాదునిఁజంపగొట్టి) దుర్మార్గుఁడా! నీకింత యవిధేయతయా? బాలకులారా! మీకు భోజనమునకు వేళయాయె. మీయిల్లకు వెడలిపొండు. ఓరీ ప్రహ్లాదా! "ఓం హిరణ్యకశిపవేనమః" యని నీవనువఱకు నీవిక్కడనే యుండవలయు. కూడు లేక చావవలయు. ఏమో బాలుడవని కొన్నినాళ్ళుపోవనిచ్చిన నీకింత తలబొగరు గలిగెనా? బాలకులారా! పొండు. (బాలకులు నిష్క్రమి)

చండ — ఏమి? మేముచెప్పినమాట చెప్పుదువా లేదా?

ప్రహ్లాద — మీకు మారుపలుకనగునా? పాఠముల మీరు చెప్పినదంతయు నేర్చుకొనుచున్నానే.

అమర్క — ఇట్లుండవలయు బుద్ధిమంతుల లక్షణము. అనుము "ఓన్నమోహిరణ్యకశిపవే"

ప్రహ్లాద — "ఓన్నమో నారాయణాయ" —

చండుడు — పలుగాకి! ఇటు గాదునీకు శాస్తి. పడియుండుమిందు. మేము చెప్పినమాట యనుటవఱకు నీకు కూడు లేదనుకొనుము. (అని అమర్కునితో నిష్క్రమి).

ప్రహ్లాద — అయ్యో! వీరెంత తెలివిలేనివారు? మాతండ్రియే దైవమనుచున్నారే? లేకున్న కూడు లేక చంపెదమనుచున్నారే! నారాయణ! శ్రీహరి! నీభక్తి నాకొక్కటికలిగియుండ నాకన్నము వేఱేకావలయునా? చండామర్కుల వంటివారు ననుఁజంపువారలా? వారితెలివి యింతయున్నది. పరమేశా! లక్ష్మీవల్లభా! ఏదీ నాకుఁ గాన్పింపుము. అహా! కనుపించితివా! భళిరేభళిరే (అని గంతులు వేయుచు) దేవా! ఏలమరల మఱుఁగయ్యెదవు? పోకుము. పోకుము. నీపోయిన నాకు దుఃఖముగలుగును (అనిపాటపాడుచుండ).

అనుబంధము 18.

[ప్రవేశము: చండుఁడు అమర్కుఁడు దూరమున.]

చండుఁడు — అమర్కా! చూచితివే యీబాలుని హరిభక్తి యెంతదృఢమైనదనవలయు? ఆకలియనినైన నెఱుకున్నాఁడే. రక్షోవల్లభునికట్టిమారుఁడు పుట్టెను. వీనికి నారాయణస్మరణ విడిపింపుమని శుక్రాచార్యుఁడు నియమించెఁగదా? విడుపించుటట్లుండ నాస్మరణమూనరుచు వచ్చెనే?

అమాత్య—ఓరి చండా! మనప్రభువారకు యీ బాలుని కాకలి గలిగించిన నేమి ప్రయోజనము తుదకు ప్రభువునకు కోపము వచ్చునేమో? వాని స్మరణ వానికే యుండుఁగాక. కూడదు లేక చంపిన నేమి ప్రయోజనము? ఇంటికిఁ బిలుచుకొని పోదము రమ్ము.

(అని ప్రహ్లాదుని యొద్దకువచ్చి) ప్రహ్లాదా!

ప్రహ్లాద—స్వామీ—వచ్చితిరా! మా శ్రీహరినిఁ జూచితిరా? కనిపించినట్టే కనిపించి నాకు కానరాకఁ బోయెనే. అయ్యో! పిలుఁపుడు నాకుఁ జూపుడు.

చండుఁడు—కానిమ్ము. మా శ్రీహరి-గోహరి. పోదము రమ్ము. (అని పిలుచుకొని పోవుదురు)

తృతీయాంకము-తురీయరంగము.

హిరణ్యకశిపు నగరు.

[హిరణ్యకశిపు లీలావతి.]

లీలా—నాథా! నాకు కుమారుఁ జూడ బుద్ధిపుట్టుచున్నది. దాదాపున్న నారు నెల లాయెనే వానిఁ జూడక, భుజింపఁ బెట్టక, తలయంటక, నీళ్లుపోయక, ముద్దాడక.

ఉ. ఆరయ నాఁడు నేఁడు నెల లాయెఁ గదా మన పట్టి విద్యలన్
నేరువ రాజ శ్రాద్ధకును నిచ్చలపున్మది పోయె నొంటిగా
నేరహి నిల్చెనో చదువులెట్లు గ్రహించెనో క్షీణకేతువుల్
గేరెను నాకుమారుఁ దిలకింపఁగ నాకు మనంబు గ్రాగెడిన్.

హిరణ్య—కామినీ! నాకును నట్లే చూడ బుద్ధి కలుగుచున్నది. వాని చూడకుండుటను నాకేమి పగయా? ఇంటికి వచ్చుచుండ వానికి భయము కలుగదనియు, వానికిఁ పట్టువడిన దుర్మతము మానదనియు, నూహించి గురుకులవాసమే యొనర్చి భోజన మజ్జనాదులకు సయితము మండియుండినను మేలు కలుగఁ గలదని కదా వానిని శుక్రకుమారుల కప్పగించి యున్నాను. ఎంతటి? సేవకా! నీవిక్షణము నన్బోయి చండామార్కులను, నా కుమారుని బిలుచుకొని రమ్మని చెప్పుము.

సేవక—చిత్తము. (నిష్క్ర)

హిరణ్య — ఆయిమాసములకుముందే చక్కగ విద్య నేర్చియుండె. ఇప్పుడక్కడనేయుండి నందున నింకను విద్యాధికుఁడైయుండును. ఆపేర పిలువరాని పలుగాకిని మాత్రను స్మరింపకయుండెనా యెంతయో విద్వాంసుఁడనిపించుకొనుచుండె. అదె యందెల చప్పుడు వినిపించుచున్నది. వచ్చుచున్నాఁడు కాఁబోలు.

[ప్రవేశము: చండామార్కులు ప్రహ్లాదునితో ప్రక్కన]

చండుడు —

ఉ. "త్రిప్పకుమన్న మామతము దీర్ఘములైన త్రివర్గపాఠముల్
దప్పకుమన్న నేఁడుమన దైత్యవరేంద్రుని మ్రోలమేము ము
న్జెప్పినపాఠముల్వదలి చెప్పకుమన్న విరోధిశాస్త్రముల్
విప్పకుమన్న దుష్టమగు విష్ణుచరిత్రకథార్థ జాలముల్".

ఆచార్య! ప్రహ్లాదా! నిన్ను వేడుకొందుము మేము చెప్పినపాఠములన్నియుఁ జక్కగ కవింపుము. అడిగినమాటకుత్తరమిమ్ము. ఆవిష్ణుని ప్రస్తావనమాత్రము నీతండ్రియెదుట నెత్తకుండ మమ్మనుగ్రహింపుమా!

హిరణ్య — (ప్రహ్లాదుని సమీపించి యాలింగనముఁ జేసికొని తీకమూపైకెఁబోవును).

లీలా — (ప్రహ్లాదుని కౌఁగిలించి ముద్దాడును).

హిరణ్య — (ప్రహ్లాదుని తనతొడపైఁ గూర్చుండఁబెట్టుకొని).

శా. చోద్యంబయ్యెడి నింతకాలమరిగెన్ శోధించి యేమేమి సం
వేద్యాంశంబులు సెప్పిరో గురువులేజాడన్ పఠింపించిరో
విద్యాసారమెఱుంగఁగోరెద భవద్విజ్ఞాతశాస్త్రంబులోఁ
బద్యంబొక్కటి సెప్పి సార్థముగఁదాత్పర్యంబు భాషింపుమా.

ప్రహ్లాద —

కం. చదివించిరి ననుగురువులు
చదివితి ధర్మార్థముఖర శాస్త్రంబులు నేఁ
జదివినవి గలవు పెక్కులు
చదువులలో మర్మమెల్లఁ జదివితి దండ్రీ

కం. కడవెడు పెరుగుఁ జిలికి బ
ట్టెడు వెన్నన్ వెలికిదీయు కేవిని నేనె
క్కడు వేదశాస్త్రములలోఁ
బడసితి సారంబు దనుజపాలక చంద్రా.

హిరణ్య—అయ్యా! చదువులలోని మర్మముఁ దెలిసితివా? నాకెంత సంతోషము. నీతోడి బాలురెల్ల మహానీతి విదులైయున్నారని విని నీకొరకై యెంతో యెదురు చూచుచుంటి.

శా. నిన్నుం మెచ్చిరనీతిపారగరిమన్ నీతోడిదైత్యార్భకుల్
కన్నారన్నియుఁజెప్పనేర్తురుగదా గ్రంథార్థముల్ దక్షులై
అన్నా యెన్నఁడు నీవునీతిమతి నొందంచున్ మహావాంఛతో
నున్నాడన్ననుఁగన్నతండ్రిభవదీ యోత్కర్షముం జూపవే.

కుమారా! శాస్త్రములలో సారముఁ బడసితినంటివే! ఏది నీసారము?

ప్రహ్లద—

కం. శారీరకాంతి విజిత మసారము
భక్తావనైకచాతుర్య దయా
సారమఖిలభీకరభుజసారము
హరితత్వమొకటెసారముతండ్రీ.

హిరణ్య—(ఆశ్చర్యమునభినయించి) అయ్యా! కుమారకా ఇదియేమిచదువు? ఏమి సారము! ఆ దురాత్ముఁడగు హరిని యేల స్మరించెదవు?

శా. నాకుం జూడగఁజోద్యమయ్యెడిఁగదా నాతండ్రియీబుద్ధి తా
నీకుం లోపలఁద్రోచెనో పరులుదుర్నీతుల్ ప్రశంసించిరో
యేకాంతంబున భార్గవుల్ పలికిరో యీదానవశ్రేణికిన్
వైకుంఠుండుగృతాపరాధుఁ డతనిన్ వర్ణింప నీకేటికిన్.

ప్రహ్లాద—అయ్యా! ఆదియంతయు దైవాయత్తము. మాధవ మనోహరచరణములపై భక్తిమై నెలకొనియున్న మానసము దేవాంతర ప్రసక్తికిఁ బూనునే?

సీ. మందారమకరంద మాధుర్యమునదేలు
మధుపంబుబోవునే మదనములకు
నిర్మలమందాకినీ వీచికలదూఁగు
రాయంచ చనునె తరంగిణులకు

లలితరసాలపల్లవఖాదియై చొక్కు
కోయిలసేరునే కుటజములకు
పూర్ణేందుచంద్రికా స్ఫురితచకోరకం
బరుగునే సాంద్రనీహారములకు

తే. గీ. నంబుజోదర దివ్యపాదారవింద
చింతనామృత పానవిశేషమత్త
చిత్తమేరీతి నితరులఁజేరనేర్చు
వినుతసద్గుణశీల, యోదనుజపాల.

హిరణ్య — శుక్రకుమారులారా! ఇదియా వీని చెప్పినచదువు?

చ. పటుతరనీతిశాస్త్రచయపారగుజేసెదనంచు బాలునీ
వటుగొనిపోయి వానికి ననర్హములైన విరోధిశాస్త్రముల్
కుటిలతఁజెప్పినాఁడవు భృగుప్రవరుండవటంచునమ్మితిన్
గటకట బ్రాహ్మణాకృతివిగాక యథార్థపుబ్రాహ్మణుండవే

చండుడు — (చేతుల జోడించి).

ఉ. తప్పులులేవుమావలన దానవనాథ విరోధిశాస్త్రముల్
జెప్పము కూర్మిరులై పరులు జెప్పరు నీచరణంబులాన సు
మ్మెప్పుడు నీకుమారునకు నింతయునైజమనీష యెవ్వరుం
జెప్పెడిపాటిగాదు ప్రతిచింతఁ దలంపుము మాటలేటికిన్

అమ — కం. మిత్రలము పురోహితులము
పాత్రులమేమదియుగాక భార్గవులమునీ
పుత్రునికిటువలెఁ జెప్పఁగ
శత్రులమే మేముదైత్యచంద్రానీకున్.

ప్రహ్లాద — అయ్యా! వారినేల కోపగించెదరు? పూర్వజన్మసుకృత పరిపాకమునఁగాక హరి పూజా పుణ్యము లభించునా? అది యొకరుచెప్పిన వచ్చునా?

ఉ. అచ్చపుంజీకటింబడి గృహవ్రతులై విషయప్రసక్తులై
చచ్చుచుం బుట్టుచుం మరలం జర్వితచర్వణులైనవారికిన్
జెచ్చెరం బుట్టునే పరులు సెప్పినన్నైన నిజేచ్ఛనైననే
మిచ్చిననైనం గానలకు నేగిననైన హరిప్రబోధముల్.

హిరణ్య—దురాత్మా! నీవింకొకసారి వానిపేరెత్తిన నినుఁజంపివైచెద.

ప్రహ్లాద—తండ్రీ! ఆపేరెత్తవలయునన్న నాయత్నమా? ఎత్తకుండుటకు నాకుసాధ్యమా?

తే గీ. అయ్యవినవయ్య నాహృదయంబునందె
కాదునీయందు సకలలోకములయందు
నుండివిష్ణుండె యీయాప్రయోజనములఁ
దానెకావించునొక్కఁడె స్వతంత్రుడగుచు.

హిరణ్య—కులనాశకా! నీకింతకావరమా? (అని కత్తినెత్తి ప్రహ్లాదుని గొట్టబోవ).

అనుబంధము 19.

లీలా—(చేతులుపట్టుకొని) నాథా! నీవు కోపగించుట కీబాలుఁ డెంతటివాఁడు! పిచ్చుకపై బ్రహ్మాస్త్రమన్న విధానమగుఁగదా?

చండ—మహాప్రభువా! క్రోధముజ్జగింపుము.

కం. "నీపాపనిఁ జదివింతుము
నీపాదములానయింక నిపుణతతోడన్
గోపింతుము దండింతుము
కోపింపకుమయ్య దనుజకుంజరపటీ"

హిరణ్య—ఇంకచాలింపుడు. మీచదువులింకేమియు వలదు వెడలిపొండు.

చండ, అమర్క—చిత్తము. (నిష్క్ర)

హిరణ్య—బాలకా! నీవీదుష్టమతము మానదువా లేదా?

సీ. "అస్మదీయంబగునా దేశమునఁగాని
మిక్కిలిరవిమింట మెఱయవెలచు
నన్నికాలములందు ననుకూలుఁడై కాని
విచ్చలవిడిగాలివీవ వెఱచు

వృత్రపతాపానలమందీ కృతాగ్నియై.
విద్వేషమున నగ్ని వెలుఁగ వెఱచు
నతితీక్ష్ణమైన నాయాజ్ఞనుల్లంఘించి
శమనుండు ప్రాణుల్ల జంపవెఱచు
తే. గీ. నింద్రుఁడొదల నాగ్రామోల నెత్త వెఱచు
నమరకిన్నర గంధర్వయక్షవిహగ
నాగవిద్యాధరావలి నాకువెఱచు
నేలవెఱవవు పలుక నీకెవరుదిక్కు".

హిరణ్య—ఎవఁడున్నాఁడురా నీకుదిక్కు?

ప్రహ్లాద—అయ్యా! నీవిట్లడుగ నేనేమని వచింతు?

తే. గీ. దిక్కెవ్వఁడు దుర్బలురకు
దిక్కెవ్వఁడునీకునాకుఁ ద్రిదిశాదులకున్
దిక్కెవ్వఁడు భూజనులకు
దిక్కెవ్వఁడు అతఁడుహరియే దిక్కగుతండ్రీ.

హిరణ్య—ఇంతయ్యు నీదుష్టమతము మానవా? తరుణీ! యింక నేను సహింపజాలను. కొడుకగుఁగాక, ఎవ్వఁడైన నగునేగాక నావిరోధిపక్షు మవలంబించువాని మన నివ్వను. ఒక గడియ వీనికవకాశమిచ్చితి. కొడుకే నీకుఁగావలయునన్నఁ జక్కగ నుపదేశ మొనర్చి దుష్టమార్గమునుండి త్రిప్పుము.

అనుబంధము 20.

బ్రతికిద్దే యుండవలయునని వీడిఁచ్ఛయించునేని వీఁడును దుర్బుద్ధివీడువాఁడు. నేఁనిదె మరలివచ్చెద. (నిష్క్రమి.)

లీలా—అనుఁగుపట్టీ! చూచితివా నీజనకుడెంత కనలియున్నాఁడు? ఏల యాతనికిఁ గ్రోధము జనించుభంగినాచరించెదవు? జనకాజ్ఞాయవశ్యము పాలింపఁదగినదికదా? కుమారా! తండ్రిని తిరస్కరించుట పాడిగాదు. అతఁడు దుష్టమార్గమన్నదానిని నీవేలవిడువరాదు!

ప్రహ్లాద—అమ్మా! లోకరక్షకుని జగదీశుని రమావల్లభుని స్తుతియొనర్చుట దుష్టకార్యమా!

లీలా—అయ్యా! దుష్టకార్యముకాదనియే యనుకొనుము. తండ్రికొరకై నదిమాన వచ్చుగదా?

ప్రహ్లాద—సత్యమే? నాయట్టిబాలుని మనసునకు సయితము తరుణోపాయము గలిగించు సత్కార్యము దుష్కార్యమన్నఁ దండ్రియైన నేమి, అది వినవచ్చునా? ఇందున పిత్రాజ్ఞోల్లంఘన పాపము గలుగునా?

లీలా—అన్నా! పోనిమ్ము! నీవు సత్కార్యమేయని యంటివిగదా? దాని విడువకున్న మానె నీమనసున నీవు నుతించుకొనుము. వెలికిఁజెప్పి తండ్రిమనసునకేల యసంతృప్తి గలిగింపవలయు?

ప్రహ్లాద—అమ్మా! నాకేమిభయము? ఆశ్రీవల్లభుని పాదసేవ మనోవాక్కర్మములనే నొనర్పనుండ మనసునఁదాచనేల?

లీలా—అయ్యో! కుమారా! నీతండ్రి నినుశిక్షింతు సంహరింతునని చెప్పలేదా? అట్టి క్రోధమునకేల యవకాశమీవలయు?

ప్రహ్లాద—అమ్మరో! నీవాడునది భ్రాంతిగదా? ఈలోకమున ఒకరినొకరు శిక్షించువారున్నారా? అన్ని శిక్షలకు మాధవుడేకదాకర్త? అతని యాజ్ఞలేక నొకరి నొకరు శిక్షించువారలా?

లీలా—పుత్రా! నీకేమి గుణము పట్టువడియె? ఈయాడునకే నీకుఁగల దైవభక్తికి సంతసింపవలయుటమాని, దానికి గాఁగల ఫలమునకై దుఃఖింపవలసి వచ్చెగదా? మాయన్నా! విడువుమీమతము.

అనుబంధము 21.

నీజనకుఁడు జగమునంతయు గెలిచి స్వాధీనమందుంచుకొని జగతీశుఁడును జగదీశుఁడును నతడేయై యున్నాఁడు. అతని యెదుట ప్రత్యుత్తరమిచ్చి యొకఁడు బ్రతుకఁగలడా? అతని కొకరడ్డము రాఁగలవారలా? పట్టీ! నామాటవినుము. ఎవరికొఱకు గాకున్న, నిన్నొక రంగుళమునఁ జెనకుటఁజూడఁజాలని నాకొఱకైన నీపట్టుమానుము.

ప్రహ్లాద—తల్లీ! ఈమాటనకుము. బ్రదుకుతెరువుపదేశింపఁగలనీవు నాకిట్లుపదేశము సేయఁజనునే? నీవేమైన నొనర్పుమనుము, శిరసావహించి యొనర్చెద. హరిభజన మానుటమాత్రము నాచేతఁగానిపని. నీకునమస్కరింతు. నను మన్నింపుము.

(అని కాళ్ళఁబడును)

[పునః ప్రవేశము: హిరణ్యకశిపుఁడు.]

హిరణ్య—ప్రియా! ఈకుమారుఁడు తనదుర్బుద్ధి వదలినట్లున్నదే? నిను మన్నింపఁగోరినట్లున్నదే? ఇప్పుడు సంతసించితిని. (ప్రహ్లాదునెత్తుకొని ముద్దాడి) కుమారా! నీవు మాయన్నవుగా? నిన్నెంతెంతో శిక్షింపవలయునని యెంచియుంటినే? నీయసువుల హరింపఁదలఁచి యుంటినే? కుమారా! ఇంకఁ జేయవుగా హరిభజనము?

ప్రహ్లాద—అయ్యా! ఆభజన మానుట నాకుసాధ్యమా? నాశరీరముతోడ బుట్టినదికదా నాకో విష్ణుభక్తి? నీవుగొప్పవాఁడవు. జగమునంతయు స్వాధీనమందుంచుకొన్న వాఁడవు. నాకుతండ్రివి. పూజనీయుఁడవు. నీమాట జవదాటక నేజరుపఁగోరుదు వేని హరిభజనము మాత్రము మానమనకుము.

హిరణ్య—ఓరీదురాత్మా? ఐన నీదుర్బుద్ధిమానవా? చూడుము. మగల నేద్రిప్పువాడను గాను. కొడుకని చూచువాడనుగాను. చంపింతునంటినా చంపింపకఁ దప్పను. ఇంకాభజన మనోవాక్కాయములమానితినని నాచరణము లంటుము. కాకున్న నీవు చచ్చితి వనుకొనుము.

ప్రహ్లాద—అయ్యా! నను౯జంపించితివా మేలాయె. అందుకెట్లయిన నోర్చుకొందుగాక, రమావల్లభు భజనమాత్రము నీవేమన్నను మానను. ఆకంజాక్షునకు నమస్కరింపనిశరీర మొక్కశరీరమా? గాలినించిన తోలుతిత్తి యగుఁగదా! ఆవనజలోచను నుతింపని నోరొక్కనోరా? ఇంతవాయించిన డమడమ వాగువాద్యముగుగదా? ఆశ్రీహరిని పూజించని చేతులొక్కచేతులా? కట్టెగతిటెలుకదా! రమారమణుని చూడని కన్నులు కన్నులనవలయునా? దేహమను గోడయందుంచిన బెరుగండ్లనవలయునుగాక.

సీ. కంజాక్షునకుఁగాని కాయంబు కాయమే
పవనగుంభితచర్మభస్త్రిగాక
వైకుంఠుబొగడని వదనంబువదనమే
ఢమఢమధ్వనితోడిఢక్కగాక
హరిపూజనములేని హస్తంబుహస్తమే
తరుశాఖనిర్మితదర్విగాక
కమలేశుఁజూడని కన్నులుకన్నులే
తనుకుడ్యజాలరంధ్రములుగాక

తే. గీ. చక్రిచింతలేని జన్మంబుజన్మమే
తరళసలిల బుద్బుదంబుగాక
విష్ణుభక్తిలేని విబుధుండు విబుధుడే
పాదయుగముతోడి పశువుగాక ॥

హిరణ్య—దురాత్మా! మాయుమింకనోరు. ఇంతకావరమా? నాకెదురుగ మాటలాడెదవా. అయిన నీపాపాత్ముని స్తోత్రముచేయుటమానవు మాటికి మాటికి వచించెద. వదలవా? వదలవా? వదలవా?

అనుబంధము 22.

నిను విక్రమముగా సంహరింతు. నాయీనసంవరింతు.

ప్రహ్లాద—అయ్యా! ఏలయీమాటలు? లోకములనెల్ల పుట్టింపఁ, బెంప, సంహరింప నైకుంఠుఁడొకఁడు కర్తగాక నేనుసంహరించెదనని యొకరు చెప్పుటకుసాధ్యమా? చావురావలసినవేళ నెవరడ్డను వచ్చినను వచ్చును. రాఁగూడనివేళ నెందఱు సంహరింప నెంచినను రాదు.

హిరణ్య—అగును. కాగకును. చెప్పు మెంక కడమాట?

ప్రహ్లాద—ఇదియే నాకడమాట. త్రికాలములయందును త్రికరణములందును విష్ణుచింతనమే నాతరుణోపాయము.

హిరణ్య—కానిమ్ము, దురాత్మా! ఓరీసేవకా!

[ప్రవేశము: సేవకుఁడు]

నీవీక్షణమున యీపాపాత్ముని గొనిపోయి కాలకాభాదిరాత్రుసల కొప్పగింపుము. వారితో నాయాజ్ఞవచింపుము. ఆపశ్చిమభాగమున దూరముననున్న యున్నతశైలమునకు వీనిగొనిపోయి శిఖరమునుండి క్రిందికిఁ బడునటుల దొరలింపనాజ్ఞయిచ్చితానని చెప్పుము. నానందనుఁడనియు, సుకుమారుఁడనియు దలంపకమనుము.

(అని ప్రహ్లాదుని ద్రోయును).

సేవకు—(ప్రహ్లాదుని నీడ్చుకొని నిష్క్రమించు).

లీలా—హా! నాథా! (అని చరణములపైఁబడును).

హిరణ్య—భామామణీ! ఇంక నాశక్తి మీరినది. అట్టిదుష్టపుత్రుఁడుండుటకంటె, లేకుండుటే మేలు లెమ్ము లెమ్ము. (అని లేవనెత్తుచుండ).

(యవనిక దిగజారును.)

—॥ తృతీయాఙ్కము సమాప్తము ॥—

శ్రీ

ప్రహ్లాద నాటకము

చతుర్థాంకము-ప్రథమరంగము.

పర్వతభూమి.

[ప్ర: కాలనాభుఁడు, వజ్రదండుఁడు. ప్రహ్లాదునితోఁ బర్వతశిఖరమున].

కాలనాథ—ఓరీ! పితృద్రోహీ, ఇదే మాయాజ్ఞయైయున్నది ఎఱుఁగుదువుగదా? ఇప్పుడైనను నీవాదుష్టచింత మానెదవనిన మాటయిచ్చితివా జగదీశునొద్దకుఁబోయి క్షేమము మన్నింపవేఁడుకొందుము. ఏమందువు?

అనుబంధము 23.

ప్రహ్లాద—నేనేమందును. కృష్ణాయందును. నారాయణాయందును. కానిండు. మీయాజ్ఞ నిర్వహింపుఁడు.

కాల—(వజ్రదండునితో ఏకాంతమున) ఓరీ! వీనికి నిద్రవేళవచ్చినది. నిద్రపోయినప్పుడు చరుచాత కొనర్చిపోదము.

వజ్ర—అవును. అదియే మేలు.

ప్రహ్లాద—(పాటుపాడుచుఁ బండుకొనును).

అనుబంధము 24.

కాల—వజ్రదండా! నిద్రపోయినట్లున్నది. ఇంకమనపనిఁజేయుదమా!

వజ్ర—(ప్రహ్లాదునిజూచి) కాలనాభా! ఇంకను నిద్రపట్టినట్లు లేదు. కొంచెముతాళుదము. (ఇరువురుకొంచెముసేపు నిలిచి ప్రహ్లాదునెత్తి యట్టక్రిందవేయుదురు. శబ్దముతో ప్రహ్లాదుఁడు క్రిందబడును. ఒక ఘటికాలమున తెరక్రిందికివడిలేచును).

ప్రహ్లాద—(పాటుపాడుచు ముందటికి వచ్చును).

[ప్రవేశము: నారదుఁడు].

అనుబంధము 25.

నారద—భళీ! కుమారా! నీవు కతుధన్యుఁడవు, ఆవిష్ణునను గ్రహము నీకపరిపూర్ణము గాఁగలదు. ఉన్నతశైల శిఖరమునుండి పాతమొనర్చియు నిచ్చుకైనఁ గందకుండ యున్నాఁడవే?

ప్రహ్లాద—మహాత్మా! నమస్కరించెద. నీవెవ్వరవో నెఱుఁగను. ఐన నీవీణాగానము వినగా, నీవు హరిభక్తశిఖామణివని తెలియవచ్చెఁగాని నీధ్వనిమాత్ర మెందో కలలో విన్నట్లున్నది.

నారద—కుమారా! నేనారదుఁడను.

ప్రహ్లాద—ఆహా! నీవా నారదుఁడవు? (నమస్కరించి) సాధారణముగా మానవులకంటి కగోచరుఁడవైన నిన్నుఁ గనుగొను మహాపుణ్యమెవరికి లభింపఁగలదు? మహాత్మా! నను ధన్యుఁ జేయఁగదా నీవిందే తెంచుట.

నారద—కుమారా! నిన్నుఁ గాంచుటచే నాకును ధన్యతసిద్ధించె. హరిభక్తులగు మము బోంట్లెల్లనీకు వెలుఁగుఁబట్టుటకైన నర్హులముకాఁజాలము. ఇదియంతయు నీపూర్వజన్మ సుకృతఫలము. ఎవరుమాన్పినను నీకా రమేశునిమీఁద భక్తి మానఁజాలదు. దృఢభావమున నీవతనిని నమ్మితివా యేకీడును రాదు.

సీ. ఓబాలహరిభక్తయోగి నిన్నుఁ జూడనా
స్వాంతంబునను నిండె సంతసంబు
బరికింపఁగాఁ బూర్వభవపుణ్యఫలము న
గాకింతఘనభక్తి గలుగఁగలదె
యీయీడున కెయున్న యీభక్తి యెవరెం
తమాన్పఁ బూనిననైన మానఁగలదె
వైష్ణవాగ్రణులలో వరమణివై యీడులే
కున్నవాఁడవేయో కుమార

తే. గీ. వసుధ ననుఁబోలు భక్తులెవ్వరుగాని
తెలియ నీప్రాభవమునకు దివియపట్టఁ
జాలువారెమె యెన్నిచందాలనైన
వేదహితపాదలోల ప్రహ్లాదబాల!!

నినుఁ జూచుటకే నేవచ్చితి. ఇఁక నేఁ బోయివచ్చెద.

ప్రహ్లాద—మునికులతిలకా! ఎంత ప్రాణముపైవచ్చినను హరిభజనము మానని పుణ్యము నాకుఁగలదుగదా?

నారద—(ప్రహ్లాదుని నాలింగనముఁ జేసి) బాలభక్తాగ్రేసరా! నీ వేమియు యోచింపకుము. ఈభక్తి నీకెన్నఁటికిని తప్పదు. ఎవరెంత కీడొనర్చినను నిన్నేమియు బాధింపఁజాలరు.

(యవనికపడును)

చతుర్థాంకము-ద్వితీయరంగము.

హిరణ్యకశిపునగరు.

[లీలావతి మూర్ఛిల్లియుండును ప్రక్కన హిరణ్యకశిపుఁడు].

హిరణ్య—తరుణీమణీ! ఏమిచింతించి యేమిప్రయోజనము? ఇది యత్నములేనిపని. ఊరక శోకము మానుము.

లీలా—నాథా! బాలుఁడనియైన నించుకంతయు కరుణింపకఁబోయితివే? ఎట్టిదుర్మతమలవడినను సుతుని శిక్షింపవలయుఁ జక్కనిమార్గమునకుఁ దేవలయుఁగాక, చంపఁబంపుదురే? అయ్యో! ఈ పటుకు నాకుమారుఁడేమైయున్నాఁడో? వాని వియోగదుఃఖము భరియించి నేమనఁగలనా?

సీ. రక్కసుల్పట్టఁద్రోయ రక్షింపరావె
    మాతల్లియనుచు నన్నుఁదలఁచెనేమొ
పైనుండిపడఁబోవుపడి దిక్కులో(?)పక
    యమ్మా యనుచుఁజాల నఱచెనేమొ
మిగులనేరములేక తెగటార్చెఁదండ్రి
    బల్మాక్రియుండనుచు నాడికొనియెనేమొ
తండ్రిచంపఁగబంపఁ దానడ్డపడదయ్యెఁ
    దల్లియంచని తల్లడిల్లెనేమొ
తే. గీ. యెట్టులున్నవాఁడో యేమయినాఁడొ నా
    కకటవానిముద్దు మొగముఁజూచు
భాగ్యమింక లేదో పాపనినేనెందు
    వెదకుదానెనట్లు బ్రతుకుదాన.

ప్రాణేశా! మన్నింపుము. నీసుతునిఁ బిలిపింపుము. నీకులాభరణమును.

హిరణ్య—తన్వీ! ఇదియేమిభ్రాంతినీకు? వాఁడొకకొడుకని నీవు భావించెదవా? నందనవనమున విషవృక్షము పుట్టినట్లు బుట్టినాఁడే? యింతయప్రియుఁడు బ్రతికిన నాకీర్తియంతయు పొలివోవదా?

[ప్రవేశము: కాలనాభుఁడు]

కాల—దేవా! మీయాజ్ఞతెలంగున మీకొమారుని శైలశిఖరముపైకిఁగొనిపోయి యందుండి యావైపునున్న యగాధబిలమునఁ ద్రోసివచ్చితిమి.

హిరణ్య / లీలా } హా! కుమారా! (యనిమూర్ఛిల్లుదురు).

అనుబంధము 26.

లీలా—అయ్యో! పుత్రా! ఈ యేడేండ్లుమాత్రము పెంచుటయే నాకుఫలమా? నీ కాపాడు హరిభజన మెట్లలవడియె? నీజనకునికి నీవేల శత్రువుఁడవైతివి? అయ్యో! తనయా! అంతయెత్తునుండి నీవగాధకూపమునఁబడునప్పు డమ్మాయని నన్నెంత తలఁచితివో? ఎట్లుభరించితివో. అయ్యయ్యో! నేనెట్లుసహింతును? నాథా! నీ కించుకైన కరుణలేదయ్యెనే? కన్నకుమారు వధింపఁబాల్పడితివే?

హిరణ్య—హా! కుమారా! నినుబాసి నేనెట్లుజీవింతు? ననుతిరస్కరించుబుద్ధి నీకేలకలిగె. ఏలయదురాత్ముని స్మరించుట మానవైతివి. నీపాటల యర్థమునకుఁ గంటగించినను నీ ముద్దుపాటల మరల మరల వినఁగోరు యభిలాష జనించుచుండెనే. నేనింకెవ్వరి పాటల వినఁగలను? హా! పహ్లాదా (అనిగట్టిగ నఱచును).

(లోపలధ్వని "అయ్యా ఇదేవచ్చితి" నని)

హిరణ్య—తన్వీ! ఏమాశ్చర్యమిది? మనకుమారునిధ్వని విన్పట్టాయె? నాకేమైనను భ్రమయా! లేక నీకు నట్లేవినఁబడెనా?

లీలా—నాథా! నాకును నిక్కముగా వినఁబడియె.

(ప్రవేశము : ప్రహ్లాదుఁడు పాడుకొనుచు)

అనుబంధము 27.

లీలా—(పోయి గట్టిగా నాలింగనము చేసుకొనును)

హిరణ్య—(కొంతసేపు దిగ్భ్రమము నభినయించి తర్వాత పోయి ప్రహ్లాదునెత్తుకొని ముద్దాడి) నాతనుజా! మరల నాయొద్దకువచ్చితివా? ఇంక నీ దుర్వర్తము మానితివి గదా? అయ్యో! క్రూరాత్ముఁడనైన నేను నీకు శైలపాతశిక్ష విధించితినేయని నీ కాగ్రహము కలుగదుగదా? అయ్యో! నీవెట్లువచ్చితివి? ఆ కూపమునుండి యెట్లు తప్పించుకొంటివి? మహోన్నత స్థానమునుండి క్రిందఁబడుట కెట్లోర్చితివి? నీవేతప్పి వచ్చితివా లేక నాచారులేనినుఁద్రోయలేదా?

ప్రహ్లాద—అయ్యో! నీచారులు నన్ను కూపమునఁ ద్రోసెదమనిరి. ఎంతసేపుచూచినను ద్రోయరైరి. ఆ శైలశిఖరముపై నిద్రించితి. ఇంతకు కొంతముందు నిద్రనుండి లేచితి చూచెదకదా! ఎట్లో యాపర్వతముక్రిందికి వచ్చియుంటి. వారేత్రోసిరో, నేనే పడితినో నేనెఱుంగ? ఇట్లేవచ్చితి.

హిరణ్య—కుమారా! మిక్కిలి సంతసించితిని. నాభాగ్యవిశేషముననగదా నీవుమరలి వచ్చితివి ఇంకపోయినది పోవనిమ్ము. నీకుపట్టువడియున్న దుష్టమతము మానుము? ఆకలుషాత్ముని పేరింక నుడువకుము. నాతమ్ముని జంపిన పాపాత్ముఁడుఁగదా వాఁడు.

ప్రహ్లాద—జనకా! తననామస్మరణచే యల్లవారికలుషములు క్షాళనముసేయనున్న ప్రభావముగల యాయిందిరావల్లభుని నీవుకలుషాత్ముఁడంటివే! ఇందుకు నేనెట్లోర్తును.

హిరణ్య—ఛీ-దురాత్మా! మరల నీమాటచెప్పుటకా నీవువచ్చితివి? కలుషమతులగు నాభటులు నేచెప్పినయాజ్ఞ నిర్వహింపక నినుశైలమునుండిఁ బడఁద్రోయక స్వామిద్రోహమొనర్చియున్నారు కాఁబోలు? వారికిదగిన శిక్షయొసంగెద. అట్లుగాకున్న నీవు ప్రాణములతోనిటువచ్చియుందువా? ఓరీసేవకా!

[ప్ర: సేవకుఁడు.]

నీవీక్షణమునబోయి మంత్రిసత్తముని విశ్వజిత్తునిఁ దోడికొనిరమ్ము.

సేవక—చిత్తము.

హిరణ్య—లీలావతీ! చూచితివా యీదురాత్ముని కండక్రొవ్వు? ఇప్పుడువీఁడాడిన మాట యింకొక్కసారియాడిన నేవీనిఁజంపింపకవిడువను.

[పునః ప్రవేశము సేవకుఁడు.]

సేవక—దేవా! ఆచార్యులవారు విచ్చేసియున్నారు. మీమంత్రిసత్తముఁడు నిప్పుడే వచ్చెదనని నుడివె.

[ప్ర: శుక్రాచార్యుఁడు.]

శుక్ర—హిరణ్యకశిపూ! నీకుమారుని శైలమునుండి పడఁద్రోయించితివఁట. అదివిని నామనసు కళవళముఁజెందె. నీభటుఁడగు కాలనాభుఁడును నీకుమారుని శైలమునుండి యగాధకూపమునఁద్రోసినది నిక్కమనివచించె. నీతోమాటలాడవచ్చుచుండ దారిలో నీకుమారుఁడు బ్రతికివచ్చియున్నాఁడనితెలిసె. ఏమాశ్చర్యమిది?

హిరణ్య—బ్రతికివచ్చియున్నాఁడన్నియే దుఃఖించుచున్నాను. ఈకులనాశకుఁడు చచ్చియున్న నాకింత దుఃఖముండదుకదా? గురువర్యా! మీరును చూచితిరిగదా? చిన్నప్పటినుండి వీనికి హరిస్మరణయను దుర్మతమెట్లో పట్టువడియున్నది. ఎంతచెప్పినను ప్రాణములొప్పఁజెప్పును గాక, నదిమాత్రము మానడనుచున్నాఁడు. ఎట్లును వీఁడు చావవలసినవాఁడేయగు. ఏదోయొక్కవిధానమునఁ జంపించెద.

శుక్ర—కుమారా! బాలుని బ్రమంధ జేయుటపాడియా? ఏట్టివిధానము పట్టువడినను, నెట్లో యొకమార్గమునఁ ద్రిప్పఁజూడవలయుఁగాక చంపునంత పగసాధింపఁగూడునా?

హిరణ్య—అయ్యో! గురూత్తమా నాకేమిపగయా? నీవెఱుఁగవే? ఈశ్రేడులోకములనాయాజ్ఞ నిర్వహింపనివాఁడొకఁడున్నాఁడా? ఈబాలుని యహంకృతికి నేనోర్వఁగలనా? మీరెవరైననుద్బోధించి వానిమతము విడిపించితిరా ధన్యుఁడనయ్యెదఁగదా?

శుక్ర—లీలావతీదేవీ! నీవైన నుద్బోధింపకఁబోయితివా?

లీలా—ఆచార్యసత్తమా! నేను నెంతెంతోబోధించితి. ఎట్లుమన్త్రిప్పజాలకున్నాను. నాథుని యాగ్రహముజూడఁజాలకున్నాను. మీరైన నుద్బోధించు నానాథునియభీష్టముఁ జెల్లింతురా?

శుక్ర—చూడుమింకొకసారి వానికిఁజెప్పి?

హిరణ్య—గురువర్యా నేనొక కార్యమునకై పోవలయు. నామంత్రియు రాఁడయ్యె. ఇప్పుడేవచ్చెద. ఇంతలో నీకష్టాత్ముని దుష్టమతమునుండివారింప నుద్బోధింపుఁడు.

(నిష్క్రా).

లీల—(ప్రహ్లాదుని కౌగిలించి) అన్నా! నేనెన్నిమారులో వచించితినే. తండ్రిమనస్సునకు వెగటగుకార్యము జరుపవలదని వినకున్నావే. నేనేమి సేయుదును? అయ్యా! నీకంత భక్తియున్న వెలికిఁజెప్పికొనక మదిలోననే యుంచుకొమ్మని సహితముచెప్పితినే? కుమారా! నీవుపెద్దవాఁడవై యుక్తాయుక్త పరిజ్ఞానము గలిగినపిదప నీయిచ్చవచ్చినట్టులాచరింతువుగాక, ఇప్పుడుమాత్రము నామాటఁజేకొనుమా?

సీ. అన్నరోమదినెంత హరిభక్తియుండిన
నినుపార వెలికిరానీ యకయ్య
తనుఁగాంచిపెంచిన తండ్రియాడినమాట
పాటింపకుండుట పాపమయ్య
తనమాటవినకున్నఁ దప్పకనీతండ్రి తెంపుమై
నినుఁజంపఁబంపునయ్య
విభుఁడైన తండ్రియే వెసఁ జంపబంపిననాఁతులిం
కెవరునినోర్చితురయ్య

తే. గీ. వంతలీవొందనెట్లు భరింతునయ్య
నీకుఁగీడైన నాకెంతశోకమయ్య
యీపుగాకననోర్చు వారెవ్వరయ్య
లీలనామాటలిప్పుడాలింపుమయ్య.

అయ్యో! నీకు శైలపతన విధి కలిగినందున కింతవఱకు నేనెంత దుఃఖించితినో, యా దైవమే యెఱుఁగు. నా భాగ్యవిశేషమున నెట్లో తప్పివచ్చితివి. ఇంకనుడుగుమా నీయాచరణము? చిన్నికుమారా! నీజనకుఁడు పట్టినపట్టు సాధింపక మానఁడు. నీవతనిమాట వినకున్న నినుఁజంపక మానఁడు. నిష్కారణముగ మృతిగలిగించు కొందువేని దీని కెట్లోర్తును?

శుక్ర — చూచితివే బాలకా! నీతల్లిమాటలయందెంత యుక్తియున్నది. పుత్రతకు ఫలము జనకవాక్య పరిపాలనమే కదా? నిరంకుశాధికారముగల నీజనకుఁడు నీవు మాటతప్పిన నోర్వఁడు. నిను సంహరింపక మానఁడు. ఊరక వాగ్దోషమున సంహరింపఁబడుట వివేకమతమగునా?

ప్రహ్లాద — గురువర్యా! మాతా! మీ మాటలకు నేనచ్చెరువొందితి. సర్వధర్మములు తెలిసినవారలు మీరింత ధర్మసూక్ష్మము నెఱుఁగకుందురా? చంపవలయునన్న, పాలింపవలయునన్న, నందుకు జగదీశుఁడగు శ్రీవల్లభుఁడు కర్తగాక నితరులకు సాధ్యమా? ఒకరినొకరు చంపువారలా? చంపనే చంపిరనుకొనుఁడు. అందు కేల యోచింపవలయు? శరీరముధరించి పుట్టిన మానవునికి చావెంత నిక్కువమో బ్రతుకంత నిక్కము కాదుగదా? చావు తప్పనిది. స్థిరమైనది. బ్రతుకు సంశయమైనది. అస్థిరమైనది. ఇట్లుండఁ జావునకు వెనుదీయవలయునా? నూరేడులకు చచ్చువాఁడు నిప్పుడే చచ్చెదఁగాక. భవతారకమై, యానందజనకమై, యప్రతిమానమైయున్న, శ్రీహరిస్మరణ నేమానుదునా? ఇంక నాకు జెప్పకుఁడు. ఇది కానిపని. బ్రతికియున్నను హరినన్ను రక్షించువాఁడు. చచ్చిన నతఁడే నను రమ్మనువాఁడు. మానను. మానను. అదిగో! ఆ శ్రీహరి దివ్యమంగళ విగ్రహము ఎందుబోయినను నాకన్నుల కగపడుటమానదు. అదె! యాయిందిరా వల్లభుఁ డందున్నవాఁడు. ఇందున్నవాఁడు. ఎందునునున్నవాఁడు.

శుక్ర — (స్వ) అహా! ఈకుమారున కెంతదృఢభక్తి. వీని తండ్రికెంతదృఢవైరము? చూడఁ జూడఁ బుత్రునకు తండ్రి మృత్యువో? తండ్రికి పుత్రుఁడే మృత్యువో? తెలియఁగ రాకున్నది.

[పునః ప్ర: హిరణ్యకశిపుడు]

హిరణ్య — ఆచార్యా! సతీమణీ! ఎంతవరకు వచ్చియున్నది?

శుక్ర — (స్వ) కంఠమువఱకు వచ్చియున్నది. తలయున్కలొక్కటియే తక్కువ.

హిరణ్య — ఏమి యూరకైతిరి? ఈదురాత్ముఁడు తనమతమును మానఁడా? ఆహా! మీ మానసముఁ గలననే యెఱుఁగనయ్యో. విప్రజితా!

[ప్ర: దూరమున విప్రజిత్తు.]

విప్ర—మహాస్వామీ !

హిరణ్య—మంత్రీంద్రా ! నే జెప్పితిగదా యీకుమారుని పాపపుపట్టుదల? వీని నింకఁ జంపుటకై యెవరైన నేర్పరుపుము. మండుచున్న యగ్నిలో వైచి చంపుమనుము. సముద్రమునుంచి గుండ్లపై నెత్తుమనుము. కాలవ్యాళముల రప్పించి కఱపించి చంపు మనుము. కొఱతకువేసి గాలమునకెక్కించి తలఁదఱిగించి ఏనుగులచేఁ ద్రొక్కించి రాళ్లు రువ్వించి, యేవిధానముననైన సంహరించి యాసంతోషవార్త నాకెఱింగించి, నాతో బహుమతిఁ గైకొనుమనుము. కొనిపొమ్మి చండాలుని ? (కాలఁదన్నును)

అనుబంధము 28.

శుక్ర—దైతేయచంద్రా ! నామాట యింతపాటింపుము. నాకుమారులిద్దఱును వాని పఠింపించి యున్నారుగదా? నేనొక్కింత విద్యఁగఱపెద. తప్పక బుద్ధిమంతునిఁగా వించెద. నెలదినములలో నీయొద్దకు రప్పించి యిప్పటిప్రహ్లాదునికిని యప్పటిప్రహ్లాదుని కినిఁగల భేదము నీవే యెఱుంగునట్లొనర్చెద. ఇప్పటికి కోపముసంహరింపుము.

హిరణ్య—గురుపుంగవా ! నీమాటకు మాఱాడువాఁడనా? ఎట్టయిన వీనిబుద్ధి ద్రిప్పిన నాకత్యంత సంతోషము జనించుగదా? అవశ్యము కొనిపొమ్ము. విప్రజిత్తూ ! మా యాచార్యుఁడు తానింత ప్రయత్నముఁ జేసెదనని వచియించియున్నాఁడు. నెలదిన ములగడువుఁ గోరియున్నాఁడు. ఇదియేమాట. ఇంకొకసారి నాయొద్దకీకుమారునిఁ దేవలయునన్నఁ బరిత్యక్తహరిస్మరణునిఁగాఁ దేవలయు, లేదా సంహరింపవలయు. ఇంకొకసారి యాజ్ఞవలదు. గురువులవారియింట వీఁడెట్లు నడుచుకొనుటయు విచారించుకొనుచుండుము. వీనిబుద్ధి తిరుగకపోయెనా, నేఁ జెప్పినవిధానము నన్నిఁ యొక్కొక సారియడుగకయే చంపఁబంపుము. శైలపాతప్రాణనష్టియు బ్రదికివచ్చిన యీదురాత్ముఁ డింకెట్లుతప్పించుకొనునో చూచెద ? (శుక్ర-ప్రహ్లాద—నిష్క్రాం)

లీలా—స్వామీ ! నేను హతభాగ్యురాలను. ఇట్టికుమారునిఁగనియు వాడు లేకుండనొనర్చు కొనువిధి ఘటింపనున్నది. వాఁడు వానిమతము నించుకైనను ద్రిప్పఁడని నాకు దోఁచు చున్నది. అయ్యో ! పరమాద్భుతసుధీసముపేతుఁడగు నాముద్దుకుమారుఁడు నాకు లేకుండెడుగా? నీవైనఁ గరుణించి వానియిచ్ఛపొప్పున వానిఁ బోనివ్వరాదా ?

హిరణ్య—మానవతీమణీ ! ఇదిసరియైనమార్గముగునా. నాకొడుకువలననే నాకిట్టితీర న్యక్కారముగల్గుఁ గాదునా? చూచినవారేమందురు? తనకొడుకు నేయాజ్ఞలోనుంచు కొనఁజాలనివాని యాజ్ఞనింకెవరు నిర్వహింతురు? అదిగాక నాకాజన్మ శత్రువగు వాని నాయెదుటనే ప్రశంసించుచుండఁజూచి నేనోర్వఁగలనా ?

శా. అంగవ్రాతములో చికిత్సకుఁడు దుష్టాంగంబు ఖండించి శే
షాంగశ్రేణికి రక్షసేయు క్రియ నాయాజ్ఞన్ గులద్రోహిదు
స్సంగున్ కేశవపక్షపాతి నధమున్ జంపించి వీరవ్రతో
త్తుంగఖ్యాతిఁ జరించెదన్ గులము నిర్దోషంబుగావించెదన్

(లీలావతి దుఃఖముతో నిష్క్ర.)

సేవక — దైతేయచంద్రా! నారదఋషులు వచ్చియున్నారు.

అనుబంధము 29.

(హిరణ్యకశిపుఁడు లేచిపోయి నారదఋషినిఁ బిలుచుకొనివచ్చి నమస్కరించి కూర్చుండఁజేయును).

నారద — హిరణ్యకశిపూ! ఏమి మిక్కిలిచింతతో నున్నట్లున్నది?

హిరణ్య — సంయమీంద్రా! నేనేమనివచింతును? నీయట్టివాఁడు సహితము చిరకాలము నుండియున్న నారాయణ స్మరణమాని నాపైఁగల యభిమానమున నాస్మరణచేయుచుందువే! ఇట్లుండ నాకొడుకునకు నెవరుగఱపియున్నారో నారాయణస్మరణ వ్యాధిజనియించియున్నది. ఎంతచెప్పినను నెవరుచెప్పినను వినఁడు. అయ్యో! నారదా! అమరాత్ముఁడగు నింద్రుఁడు నాసతీమణినిఁ జెఱపట్టుకొనిపోవుచుండ నీవువిడిపించి నాకెంతయు నపకారమొనర్చితివి. నాసతికిఁ గలిగిన శిశువుబుట్టినవెంటనే ఖండించు నుద్దేశమున చెఱపట్టితినని వాఁడు నీతోఁజెప్పఁడా? అట్లేఖండించియైన నున్న నాకెంతో సంతోషముండెడి. నాకున్నపీడ వీడుచుండెఁగదా?

నారద — అట్లనా? నీకంత దుస్సాధ్యముగానున్నదా? చిన్నిపాపఁడు వాఁడు నిన్నంత తిరస్కరించువాఁడా? నాకాశ్చర్యముజనించె. అట్టివానిమాత్రము మన్ననీయరాదు. మన్ననిచ్చిన నీయశమునకే కళంకము పెట్టినట్లగు. నీతమ్ముని జంపిన మహావిరోధిని నీచిన్నబాలుఁడు నీయెదుటనే నుతించునది వినియోర్చుటకు సాధ్యమగునా? అట్టి యహంకారబుద్ధిమాత్రము పెరుగనియ్యరాదు. తుదకువాఁడుపోయిన నేమి మీరిఱువురుఁ జల్లగనున్న, నెందఱట్టి కుమారులు గల్గరు?

హిరణ్య — శబాస్. నారదా! నీవు నిష్పక్షపాతివి. నీకున్నగుణము మఱియొక్కరికిఁ గలుఁగదు. నారదా! భోజనమునకు వేళయాయె. దయచేయుఁడు. (నిష్క్ర-)

నారద — "గోవింద దామోదర" పాటపాడుచు — (నిష్క్ర-)

చతుర్థాఙ్కము-తృతీయరంగము.

పాఠశాల.

[ప్ర: బాలురు, ప్రహ్లాదుఁడు, శుక్రుఁడు, చండుఁడు, అమర్కుఁడు]

శుక్ర—ప్రహ్లాదకుమారా! మీతండ్రితో, నేఁజేసియున్న నెలదినములగడువు మీఱఁ జొచ్చె. ఈనెలదినములు నుత్తమోత్తములగు పాఠముల నీకుగ్గడించితి. దానియర్థము మఱవవుగదా? రే.పు నీతండ్రియొద్దకుఁ బోవుదమా?

ప్రహ్లాద—అవశ్యకముగాఁ బోవుదము.

శుక్ర—ఇప్పుడు బుద్ధిమంతుఁడవు. పోయినప్పుడు నేఁజెప్పిన పాఠములనుమాత్రము వల్లించి మీతండ్రిద్వేషఁగలుగు విషయమెన్నఁటికి నుగ్గడింపకుము. ఈదినము సంతోషపూర్వకముగా మాయింట పండుగఁ గావింపఁబడియున్నది. చక్కఁగ భోజనమొనర్చి, రేపు మీయయ్యయొద్దకుఁ బోవుదము. బాలకులారా! మీరెల్లరు నేఁడుమాయింటనే భుజింపవలయు. మేముస్నానమునకు వెడలెదము. మీరింకెంతసేపు మీపాఠముల వల్లించిపోయి స్నానమొనర్చిరండు. (శుక్ర, చండ. అమర్క నిష్క్రమ)

1వ బాలకుఁడు—ప్రహ్లాదా! ఏమి మనయాచార్యులవారేమేమో చెప్పుచున్నారే? ఎల్లశాస్త్రముల చెప్పుటకుమున్దే నేర్చుకొను నీకు వారింతచెప్పవలయునా?

ప్రహ్లాద—బాలకులారా! ఏమో మనగురుఁవుచెప్పుచున్నాఁడని నేనాఁకొట్టిదగాక, మాగురువులవారు చెప్పుమార్గము ఋజుమార్గము కానేకాదు.

2వ బాలకుఁడు—అట్లనా! ఏమిచిత్రము వింటిమి! అదిఋజుమార్గముఁగాకున్న నింకేది ఋజుమార్గము! అదినీకెట్లుదెలిసె! ఏదీ ఏదీ నీనోటనింత వినఁగోరెదము!

ప్రహ్లాద—ఇట్లుకూర్చుండుఁడు. మీరునుయోచింపుఁడు. మనప్రాయమువారౌ బాలురీ నెలదినములలో నెందఱోగతించిరిగదా! వారేలగతింపవలయు! మనమేలజీవించియుండవలయు! వారిశరీరము లెక్కడఁబోయెను! అవి మొదట వారికెట్లుకలిగియుండె! ఇవి ఇంచుకయోచింతురేని కర్మానుగుణముననఁగాక దీని కింకొకకారణముండునే! శరీరమువలన ప్రయోజనముండునే యన్న, నొక్కింత ప్రాణముపోయిన వెంటనే కుళ్లి దుర్గంధముపట్టి పురుగులుపడి నశింపదా! దానిఁగాల్చెదరు, పూడ్చెదరు, పక్షిసంఘమున కాహారముగా నొనర్చెదరు. కావున శరీరము ముఖ్యముకాదుగదా! అశరీరములోనున్న యింకొక పదార్థముగదా దానిస్వాధీనముదుంచుకొని యుండునది. ఆపదార్థమేది! అదియే జీవుఁడు-ఆత్మ-యని మనచెవులవిందుము. పదార్థముల మనలఁజూతుకన్నము.

కన్నులుచూచునా! చెవులువినునా; జీవాత్మకదా కన్నుల మార్గమునఁజూచుట చెవులమార్గమున వినుట! జీవాత్మ లేని శరీరము నిలువఁజాలదుగాని, శరీరములేని జీవాత్మ నాశనమొందదు. అట్లునాశనమొందకున్న నెక్కడఁబోవును! పుణ్యపాపముల ఫలమనుభవించి వెంటవచ్చిన కర్మకొలది మరల శరీరాంతముఁగ్రహించును, అదియేపుట్టుక. అందునకొన్నాళ్ళుండి మరల నశించును. ఇట్లేపుట్టుచు-చచ్చుచు. చచ్చుచు-పుట్టుచు నెడతెగకుండును. ఆజీవాత్మ మరల పుట్టకుండుటకు నుపాయము లేదా! అదియేతరుణోపాయము. అదిదేనివలన లభించును? ఊరకశాస్త్రములవలనఁ బ్రయోజనమేమి "వర్ధచ్ఛేదనపూర్వయోః" అని చదివితిమిగదా! ఆధాతువలన నెన్ని శబ్దములు బుట్టిన మనకేమి ప్రయోజనము కలుగు? అట్టిచదువులెన్ని చదివిన నాత్మ తారకములుగావు. మనవారు గృహస్థమార్గము నవలంబించి సంసారక్లేశములఁజిక్కి చచ్చుచు పుట్టుచు, పుట్టుచు చచ్చుచు, నెన్నిజన్మములెత్తినను బంధముల్ల మానఁజాలకున్నారు. తల్లియని, తండ్రియని, కొడుకని బిడ్డయని యూరక వ్యామోహమున మడియుచున్నారు. ఈజన్మమునఁ దండ్రియైన పూర్వజన్మమున రాఁగలజన్మమున నాతడెవరు? ఇది వివేకమార్గముకాదు.

గీ॥ దీనశుభములేదు దివ్యకీర్తియు లేదు
జగతిఁబుట్టిపుట్టి చచ్చిచచ్చి
పొరలనేల నెందుపుట్టనిచావని
త్రోవవెదకికొనుట దొడ్డబుద్ధి.

1వ బాలక— అయ్యా! నీవుచెప్పిన మార్గము విననంతనే సన్మార్గమనిపించె. అయిన మనకెల్లరకు తరణోపాయమేదికలదు?

ప్రహ్లాద—కలవు, మార్గములెన్నియో కలవు. తెలియక యాచరింపని వారలట్లుండ తెలిసి యాచరింపనివారి సంఖ్యయే యీలోకమున మెండు. అవిచెప్పువారుకలుగుటదుర్లభము. చెప్పినఁ జెప్పుదురుగాక వారేయాత్రోవఁద్రొక్కరు. ఇట్లే ప్రపంచమంతయు రాగమయమై జనులు భవబంధములు బాయఁజాలక సంసారక్లేశములమునిఁగి తేలుచుందురు. ఒక వేళమార్గము చూపిన దాని ననుసరించువారు లభించుట పరమ దుర్లభము. మీకామార్గముజూపిన మీరొప్పుకొందురా? ఆచరింతురా?

2వ బాలక—అయ్యా! నీవు పుట్టిననాఁటినుండి మహామహుడవని పేరొందినవాఁడవు. చక్రవర్తికుమారుఁడవు. శైలపతన మొనరించియుండినను, బ్రతికివచ్చిన మహాపురుషుడవు. నీమాట మేముద్రోయుదుమా!

ప్రహ్లాద—అట్లయిన వినుఁడు. సంసారమనునది గొప్పసముద్రము. మమ్మునెల్లరముంచునది. అందుమునిగితిమా, లోపల చిమ్మచీకటి. కన్నులుగానరావు. వెలుతురు తెలియదు. జలజంతువులెన్నియో మ్రింగుటకు కాచుకొనియుండును. వాని మీఱఁజాలము. కన్నులు మూసుకొనియే వాని నోటఁబడవలయు. సుఖములేనేలేదు. బ్రతికినన్నాళ్లు దుఃఖమే. అదిమనము పరిగ్రహింపవచ్చునా!

బాలకులు—కూడదు, కూడదు, మనకు సంసారము వలదు.

ప్రహ్లాద—అట్లయిన వినుఁడు. దీనినుండితరింపవలయునన్న మనకొకటేసాధనము తారకుడునొకడే. అతఁడు తననామస్మరణసేసి తన్నుభక్తితోఁ బూజించువారికి సంసృతి క్లేశములు దప్పించును. అతఁడుతప్ప రక్షకుఁడింక లేడు.

బాలకులు—ఎవఁడతఁడు. ఎవఁడతఁడు! అతనిస్మరింతము. భజింతము. ఉపాసింతము.

ప్రహ్లాద—అయిన వినుఁడు. అతఁడు వైకుంఠలోకముననుండువాఁడు. ఆదిమధ్యాంతము లెఱుఁగనివాఁడు. భక్తులపాలిటిచింతామణి. నారాయణుఁడు. ఆతని కరుణవడయ వలయునన్న నేండ్లకొలఁదిఁ బూజింపఁబనిలేదు. కాయము శుష్కింపఁదపముసేయ బనిలేదు. భక్తిమైనతని నామముస్మరించి భజించినచాలును. అతఁడు జగద్వ్యాప్తుఁడు. కేశవాదినామము లెన్నియోగలవాఁడు. అతనిభజించిన మనకు భవబంధములు వీడును.

అనుబంధము 30.

బాలకులు—అయినఁ బ్రారంభింతము. ఎట్లుభజింపవలయునో యెఱిగించి మాకుమార్గ దర్శివికమ్ము.

ప్రహ్లాద—(లెండు అని బాలకులందరితో నిలువఁబడి భజనము సేయును).

అనుబంధము 31.

[పునః ప్రవేశము: శుక్రచార్యులు.]

శుక్ర—(బాలకులఁబిలిచి) బాలకులారా! ఏమిమీయాగడము! మీపాఠములమాని యిట్లేల యెగురులాడెదరు!

1వ బాలక—అయ్యా! ఇవియే మీపుస్తకములు. ఈపాఠములు మాకువలదు. ఇవిమీకే కైకొనుఁడు. మాయాచార్యుఁడు ప్రహ్లాదుఁడు. మాకుతరుణోపాయము గలిగించి యున్నాఁడు. దానిఁజూచుకొందుము.

2వ బాలక—అయ్యా! ఇన్ని సంవత్సరములనుండి మాకెన్నియో పాఠములఁజెప్పితిరే. ఈనాడు మేము నేర్చినపాఠములొకసారైనఁ జెప్పకపోయితిరే! సంసారసముద్రమున ముంచెడిపాఠములే చెప్పుచువచ్చితిరే! (అని పుస్తకములఁ బారవేయును).

3వ బాలక—కానిరా. ఈరకేల యాలస్యముచేసెదరు? మనసాతము లొప్పఁజెప్పెదము. (అని యందఱు భజనచేయుచు నెగురులాడెదరు).

శుక్ర—ప్రహ్లాదా! ఇదియా మాకిచ్చు గురుదక్షిణ? "తాఁజెడ్డకోతి వనమెల్లఁజెరచె" నన్నట్లుచేసితివే. పోదయురమ్ము నీతండ్రియొద్దకు. నీదురుద్యోగమునకు ఫలముఁ గండువుగాక. (నిష్క్ర్మి).

చతుర్థాఙ్కము-చతుర్థరంగము.

సముద్రము.

[ప్రవేశము: ప్రహ్లాదునిఁబట్టుకొని కాలనాభుఁడు వజ్రదంతుఁడు మొదలగువారు]

(ప్రహ్లాదుఁడు హరిభజనము సేయుచుండును)

అనుబంధము 32.

కాలనాభ—ఓరీ! దుర్మార్గబాలకుఁడా! ఇంక నీయాయువునుగిసె. ఇప్పుడైన నీవుహరిస్మరణమానితినని వచనమిచ్చిన మీతండ్రితో నెటులైనఁజెప్పి నిన్ను మన్నింపఁజేయుదము. లేకున్న నిదె సముద్రమున నిను దూరముగొనిపోయి పాఱవేసివచ్చెదము.

ప్రహ్లాద—ఈజన్మమున హరిస్మరణమానుట నాచేతఁగానిపని.

కాలనాభ— సీ. నుడిరాని ప్రేలెడు బుడుతఁడ వీవునీకింత
కావరమా నె హీనకర్మ

ప్రహ్లాద— అరుదారుభక్తిమై హరినామభజనంబు గడఁగి
చేయుట యిది కావరంబె

కాలనాభ— విడువిడుమా కూఁత విడకున్న నీవారినిధి
ముంచిచంపెద నిన్నుఁ గూళ

ప్రహ్లాద— వెలయు శ్రీహరి ప్రాపు గలిగియుండఁగ
నిట్టితి యధుల్ నన్నేమి సేయునయ్య

కాలనాభ—ఛీ! దురాత్మక హరిపేరు సెప్పకింక

ప్రహ్లాద— మదినడరియుండు నాపేరువదలనగునె

కాలనాభ—రమ్ము ముంచెదఁ దీసెదఁ బ్రాణసమితి

ప్రహ్లాద— నటులె కానిమ్ము పిదప నాహరిగలండు.

కాల—అట్లయిన నీయాశ్వాసము ముగిసె, పోదమురమ్ము.

(అని ప్రహ్లాదునీడ్చుచుండ).

[ప్రవేశము: బాలకులు.]

బాలకులు—అయ్యా! అతని విడిచిపెట్టుఁడు. మమ్మెవ్వరినైన, లేక మమ్మందఱినైనఁ గొనిపోయి సముద్రమున ముంచి వేయుఁడు.

కాలనాభ—దురాత్ములారా! మీకింతయహంకారమా.

(అని బాలకులఁగొట్టి పరువెత్తించును.)

కాలనాభ—(ప్రహ్లాదునిఁగొనిపోయి సముద్రమునవైచును. ప్రహ్లాదుఁ డీదుకొనుచుఁ బోవుచుండ)

(యవనికదిగఁజారును)

చతుర్థాఙ్కము-పఞ్చమరంగము.

వీధి.

[ప్రవేశము: బాలకులు.]

1వ బాలక—ఏమిప్రభావమురా ప్రహ్లాదునిది? చిన్నిపాపఁడై సముద్రమధ్యమునఁబడి యీదుకొనిపోవబట్టెను. అప్పుడారాక్షస దురాత్ములు వాని సముద్రమధ్యమునకుఁ బట్టుకొనివచ్చి లోనముంచిరి. విడువకయే పోయిరి. పదిగడియలట్లు పట్టియుంచి విడువగా నారాయణస్మరణ యొనర్చుచు నట్టె లేచెను.

2వ బాలక—మరల వానిఁబట్టి ముంచలేదా?

1వ బాలక—ముంచుటకని పట్టఁబోవవారికిఁ జిక్కకయే దూరముపోయెను. ఇంతలో నారాక్షసులెక్కియున్న పడవగొప్పగాలికిఁ దలక్రిందై యారాక్షసులే మునుఁగఁ జొచ్చిరి. అప్పుడామహాత్ముఁడు నారాయణభజన మొనర్చుచు లక్ష్మీవల్లభా! వీరిని రక్షింపుమని వేడుకొని చావనైయున్న యాయిద్దరి రాక్షసుల రెండుచేతులతో నీడ్చుకొనిపోయి గట్టు జేర్చెను. వారు మృతతుల్యులై ప్రహాదునిఁ గొనియాడుచు నిండ్లు సేరిరి.

3వ బాలక—చూచితిరా! ఇదియంతయు హరిస్మరణ ప్రభావము. మాయాచార్యుఁడగు ప్రహ్లాదుఁడు మాకుతత్త్వోపదేశమునుఁ జేసియున్నాఁడు. ఆస్మరణమాత్రము మేము గట్టిగఁబట్టితిమా మనకేఁడు లేదు. ఏకీడును రాదు. (అని భజనము చేయుచుండ ప్రవేశము మఱియొక బాలకుఁడు)

2వ బాలక—మిత్రులారా! వినలేదా? ప్రహ్లాదుఁడు గట్టుచేరి తండ్రియొద్దకుఁబోయి పాద చూపినవెంటనే యాదురాత్ముఁడాజ్యాహుతిఁగొన్న యగ్నివలె మండిపడి తనయితర సేవకులఁ బిలిపించి పాములచేఁ బ్రహ్లాదుని గఱపించుటకై యుత్తరవిచ్చియున్నాఁడు. అయ్యో! యింక మాయాచార్యుని పాములుగఱచిచంపునే? ఎట్లుచేయుదము?

4వ బాలక—మనమందఱముపోయి ఆపాములవాఁడు తెచ్చిన సర్పములన్నిటిని జంపి వేయుదము.

1వ బాలక—అవిజంపిన వేఱుకొన్ని వచ్చును. దానివలననేమియుఁ బ్రయోజనము లేదు. సముద్రమునుండి యీఁదివచ్చిన మహాత్ముని పాములేమిచేయురా? మనమేమియు భయపడవలదు. అతఁడు నమ్మిన నారాయణుఁడే యతనిపాలనుండువాఁడు. పోదమురండు.

అనుబంధము 33. (నిష్క-9)

చతుర్థాఙ్కము-షష్ఠమరంగము.

మేడ.

[ప్రవేశము: పాములవాఁడు పాములతో].

పాముల—పిల్లోని సంపేస్తే వక్కఫూరు యిస్తాడంట. యెందుకబ్బా? మాపాము వొక్క దానిపంపేస్తే అరగడియలో బూడిద సేయదూ? అందుకే నమ్మకంగా సంపేదానికి రెండు పాములు తెచ్చియుండాను. ఆపిల్లోడు యిక్కడికే వస్తాడంట. రెండున్నూ విడిచేస్తా—అదిగో! వస్తుండాడు.

[ప్రవేశము: ప్రహ్లాదుఁడు పాడుచు]

అనుబంధము 34.

పాముల—(రెండుపాముల వానిపై విడచును. అవికఱవమును పే రెండుగరుడపక్షులు ప్రవేశించి వానిసెత్తుకొనిపోవును) అయ్యో! నాబంగారుపాములు పోయెనే (అని ఏడ్చును) (యవనిక దిగఁజాఱును).

—) — చతుర్థాఙ్కము సమాప్తము (—

శ్రీ

ప్రహ్లాద నాటకము

పఞ్చమాఙ్కము-ప్రథమరంగము.

హిరణ్యకశిపు నగరు.

[ప్రవేశము: హిరణ్యకశిపుఁడు లీలావతి.]

లీలా — నాథా! ఈకార్యము మాత్రము వలదు. ఇంకనైన వాని ననుగ్రహింపుము. మన చేతులార మనబాలునికి విషమీవలయునన్న, నెట్టికాలమనవలయును? అయ్యో! నేనెట్టులోర్తును? వలదు-వలదు. ననుమన్నింపుము. ఆవిషము నాకిమ్ము. నేమృతిం జెందెద. పిదప నీయిష్టమునకు వచ్చినభంగి వానిఁజంపుము.

హిరణ్య — తరుణీ! నీకెట్టియవివేకము? ఇంతదుర్మార్గుఁడై నన్ను సరకు సేయనివాఁడు మనియుండిన రాష్ట్రమంతయుఁ జెడిపోవుఁగదా? చూడుమప్పుడే మనయూరిబాలురకు వానియుపదేశము పట్టువడి, యసాధ్యముగా హరిభజనమొనర్చుచు నూరిపెద్దలకు వారేయుపదేశకులైయున్నారఁట? ఇంక నేబ్రతికియుండియేమిఫలము? వానిఁ జంపనేవలయు. కావున నీవిషముఁదెప్పించితి. శైలపాత మొనర్చినప్పుడు నాభటులే పొరబాటొనర్చి యుండవలయు. సముద్రమునఁద్రోసినవారును వారేయైనందున, వారితరులకులోనై చక్కఁగాకార్యము నిర్వహింపక సముద్రమునఁ బడవైచినట్టు బడవైచి వానినీఁదించుకొని తెచ్చి, వాఁడే తమ్ముద్ధరించినట్లు నాతో నబద్ధములాడియుందురని నాకు దోఁచుచున్నది. ఇంక నాపాములవాఁడన్ననో, వాఁడులోబడుటయేమి యెక్కువ? గరుడపక్షులు వచ్చి పాముల నెత్తుకొని పోయినట్టు నాతో నబద్ధములు చెప్పియుండవచ్చు. కావున నేనెవ్వరినమ్ముటకును సాధ్యముగాదు. నేనైన, నీవైనఁ జేతులార నీకార్యము సేయకున్న నాకువిశ్వాసముగలుగదు. నాకుఁజూడ నారాష్ట్రములోని వారందఱుఁ జిన్నవాడని ప్రహ్లాదునియెడఁ బక్షపాతముకలిగి నాయాజ్ఞ నిర్వహించుటకుఁగొంకుచున్నారని నేనెంచెద. అదిగోవచ్చుచున్నాఁడు. నేనేయొసంగెద వానికీవిషము? వాఁడుతీసికొనకున్న నీవైనబుజ్జగించి త్రాగునట్లొనర్పుము. అక్కడికి సాధ్యముకాకపోయెనా, నేభటులఁ బిలిపించి క్రిందఁబడఁద్రోసి బలవంతమునైనఁ ద్రావించెద.

[ప్రవేశము: ప్రహ్లాదుండు హరిభజన చేయుచు.]

ప్రహ్లాదా! ఇటుగమ్ము. ఇదే యీపాత్రమున విషమున్నది. ఈశ్వరుండు మ్రింగినహాలాహలమునకు రెండవదియని పేరొందినది. అశ్వినీదేవతలనడిగి నిర్బంధించి దీనిం జేయించియున్నాను. ఇంకనీ రెక్కముక్కలాడనివ్వను. చెప్పుము కడసారి. నీవు హరిస్మరణమానెదవా, లేక యీవిషముభుజించి చచ్చెదవా?

అనుబంధము 35.

ప్రహ్లాద—(చేయిసాచి) అయ్యా! నీవునాకు పరమోపకారివి. రెండుమార్గముల నాకుం జూపితివి. హరిస్మరణ మిడువుమని యొక్కమార్గమే నాకుజూపిన దుఃఖించుచుంటిని కాని, యిప్పుడు కడుసంతోషమయ్యె. తెమ్ము ఆవిషమునిట్లందిమ్ము.

లీలా—కుమారా! ప్రహ్లాదా! వదలుమా! అయ్యో! ఆవిషమించుక నాలుక పైంబడిన నెవండుగాని మడియునంట. వదలుము హరిస్మరణ విడిచితిననుము.

ప్రహ్లాద—అమ్మా! నీవూరకుండుము. చూచెద నావిషమునందట్టి మహాత్మ్యమున్నదేమో! (విషపాత్రచేంబట్టుకొని) అయ్యా! యీవిషమంత చెడ్డదియా? హాలహాల ప్రతిమానమా? (అని నోటికత్తి త్రాగును).

లీలా—(హా! యని గట్టిగనఱచి మూర్ఛిల్లును).

ప్రహ్లాద—అమ్మా! అమ్మా! (అనితల్లియొద్దకుంబోయి శిశిరోపచారములం జేయును).

అనుబంధము 36.

హిరణ్య—(స్వ) ఆహా! ఏమనవలయు! అవిషముతప్పక చంపునదియని చక్కంగ పరీక్షించి గుణముగుఱుతించియుంటినే? త్రాగుమనకమునుపే పానకముద్రావినట్లు త్రావి యించుకంతయుం దెలివిచెడక యున్నాండు.

చం॥ "ఎఱుంగడు జీవనౌషధము నెవ్వరుభర్తలు లేరుబాధలం
దఱుంగడు నైజతేజమున తథ్యముజాడ్యములేదు మిక్కిలిన్
మెఱయుచునున్న వాఁడొకనిమేషముదైన్యము నొందడింకనే
తెఱఁగునద్రుంతు వేసరితి దివ్యము వీనిప్రభావమెట్టిదో"॥

(యవనికదిరఁజాఱును)

పంచమరాజ్యము ద్వితీయరంగము.

అడవి.

[ఒక్క ప్రక్కన నేనుఁగులగుంపు. వెనుకభాగమున యవనికాభ్యంతరము మాత్రముగలిగి ప్రజ్వరిల్లుచున్న యగ్నిజ్వాలలు. ప్రక్కనబాలకులు. మధ్యప్రదేశమున ప్రహ్లాదుఁడును రాక్షసులును.]

రాక్షసులు—ప్రహ్లాదా! అవే యేనుఁగులు వచ్చుచున్నవి. ఆవెనుక నగ్నిమండుచున్నది. మావిభుని యాజ్ఞమాకైయున్నది. నీవుహరిస్మరణ విడిచితివంటివా నిన్నుదనయొద్దకుఁ దెమ్మనియె. లేదంటివా నిన్నీయెడఁ గట్టివేసి యేనుఁగులతోఁ ద్రొక్కించుమని మాకు నాజ్ఞ. హరిస్మరణ విడిచెదనందువా—లేదా?

ప్రహ్లాద—ఇదిగో! హరిస్మరణము దిగ్దేశముల వెదచల్లుటకై విడుచుచున్నాను. (అని గట్టిగ పాడును).

అనుబంధము 37.

రాక్షసులు—(ప్రహ్లాదుఁడు పాటపాడుచుండఁగనే క్రిందఁగెడపి చేతులుకాళ్లుబిగఁగట్టి ఏనుఁగుల విడుఁవుఁడు అని గట్టిగా నఱతురు).

బాలకులు—(ముందటికివచ్చి) అయ్యో! అయ్యో! ఈపాడేనుఁగులు మాయాచార్యునిఁ జంపుచున్నవే! మనమైనను బోయి యడ్డపడుదుమా?

1వ బాలక—మిత్రులారా! మనముపోయి యేమియుఁ బ్రయోజనములేదు. ఆరాక్షసులు మమ్ములందఱిని వేయుదురు. నారాయణప్రభావమున మనయాచార్యునకేమియు బాధ గలుగఁజాలదు. కావున నీసందడమునఁ జేరి మాగురుఁడు వెలికివచ్చిన వెంటనే యతని నేకాంతమునకుఁ బిలుచుకొనిపోయి మనమందఱముగలసి హిరణ్యకశిపుని రాష్ట్రము విడిచిపోయి వేఱొకచోట సుఖముగానుందమని బోధింతము. అతనికివేఱుబాధలు లేకుండఁజేయుదము.

[ప్రవేశము: ఏనుఁగులు ప్రహ్లాదునిఁ ద్రొక్కఁజూచుఁబోవును.]

ప్రహ్లా—(అను: 37 ఒక్క చరణము పాడుచుండును).

రాక్షసులు—దురాత్మా! ఇంకనుఁ జావవా? కానిమ్ము. ఏనుఁగులుద్రొక్కి చంపిన నీశవము నగ్నిలోవేయ నెంచియుంటిమి. ఇప్పుడటుకాకున్న నిన్నే యందుంచి దహింతుము. (అని యెత్తుకొనిపోవుదురు).

[వెనుక యవనికనెత్తగా గొప్పయగ్నిఁ గనిపించును. దానినడుమ ప్రహ్లాదుఁడు నిలిచికొని
[అను: 87 రెండవ చరణము పాడుచుండ]

(యవనిక దిగజాఱును).

పఞ్చమాఙ్కము-తృతీయరంగము.

వీధి.

[ప్రవేశము: బాలకులు]

1వ బాలక— మనతల్లిదండ్రులిట్లు చెప్పుచున్నారే? మనమేమి సేయవలయు? అదిగో! నీతివేదివచ్చెను.

[ప్రవేశము: నీతివేదియను బాలుఁడు.]

నీతివేది— ఏమిరా? నన్నిక్కడికేల రమ్మని చెప్పనంపితిరి?

1వ బాలక— ఆయిన నీవేమియు వినలేదా?

నీతివేది— ఏమియువినలేదే? నిన్న ప్రహ్లాదుని సేనఁగులతోఁ ద్రొక్కించిరఁట. మీ రందఱు బోయియుంటిరఁట. ఇంతమాత్రము దెలిసె. ఇప్పటికి నాకింకను దలనొప్పి దుర్భరముగా నున్నది.

1వ బాలక— వీనికెట్లు తెలియవలయు. మనకుఁ దల్లిదండ్రులున్నారు గనుక వారిగోడు వారుచెప్పుకొనిరి. పాపమునీతివేదికేమి తల్లియా తండ్రియా, వానికెవరు చెప్పవలయు.

నీతివేది— ఏమిరా మీ తల్లిదండ్రులగోడు? వినుటకు చిత్రముగానున్నది. నాకింత యెఱింగింపుఁడు.

1వ బాలకా— నీ కెఱింగింపక మేమేమైన నడచుచుంటిమా? వినుము. ఆనాడు మన యాచార్యుని సముద్రమునవైవఁబోవ మనమువలదని యడ్డముపోవలేదా? ఆ వృత్తాంతము హిరణ్యకశిపునికి, నివేదించినంతట నాతఁడు మండిపడియెనఁట! మరలనిన్న మనముపోయిన వృత్తాంతము రాక్షసులు రాజుతోఁజెప్పిరఁట! రాజు రేపు నిండు సభ చేయనున్నాఁడఁట! ఆసభయెదుటనే యురిదీయుటకై ప్రమానుగట్టించియున్నాఁడఁట. ప్రహ్లాదాచార్యుని నురిదీసినపిదప మమ్మెల్లర వరుసగా నురిదీయుటకై యేర్పరచి యున్నాఁడఁట. మమ్మెల్లరబట్టుకొని నిర్బంధమున నుంచుటకు సేవకుల మాయిండ్లకీరాత్రియే పంపుచున్నాఁడఁట. మా తలితండ్రులు మమ్మెక్కడికైన వెడలిపొండని బోధించి యున్నారు. ఏమిచేయుదమని యాలోచించుటకై యిందుఁజేరితిమి. ఇదియేమాకథ.

నీతి— మీరేమియు నిర్ధారమొనర్చియున్నారు?

1వ బాలక— ఎమియు నిర్ధారమొనర్పలేదు. నీకొఱకై వేచియుంటిమి. ఇందేయుండి ప్రహ్లాదునితోఁగూడ నురిదీయఁబడుదమా లేక దేశభ్రష్టులమై కాన రాకుండఁ బోవుదమా? ఈ రెంటిలో నొకటికర్తవ్యము.

నీతివేది—నాయభిప్రాయము చెప్పుదునా?

1వ బాలక—చెప్పుము.

నీతివేది—ప్రహ్లాదాచార్యుని నొంటిగవిడిచి మనము వెడలిపోవుట యెంతయు నయుక్తము. అతఁడుఁ జెదీయబడఁజాలఁడు. అతని నారాయణుఁడు కాపాడఁగలవాఁడు. మన యాచార్యుఁడు మమ్ము గాపాడువాఁడు. ఒకవేళనతఁడుఁజెదియఁబడి ప్రాణములఁ బాసెనా, యతఁడు పోయినపిదప మనముండియుఁ బ్రయోజనము లేదు. కావున సంతోషముగ మృతిజెందుదము. ఒకవేళనతఁడు కాపాడఁబడి మమ్మురివేసిగా యదియే మేమివ్వగల యాచార్య సంభావయని యెంతము. ఎట్లుచూచిన నిదియేవిధానము.

బాలకులు—భళీ! భళీ! నీతివేదీ బాగుగఁ జెప్పితివి. మాకెల్లరకిదియే యభీష్టము. జయ జయ, మాధవా జయగోవిందా! (అని భజనచేయుదురు.)

అనుబంధము 38.

(నిషర్-9)

పంచమాజ్కము-తురీయరంగము.

[ప్రవేశము హిరణ్యకశిపుఁడు, మంత్రులు, సేనాధిపులు, సేవకులు, శుక్రుఁడు, చండుఁడు, అమర్కుఁడు, ప్రహ్లాదుఁడు, బాలురును భుజబద్ధులైయుందురు. ఆస్థాన స్తంభములు మనోహరమైనవి కనుపించు చుండును. ఒకచో నురిమ్రాను కనుపించును].

సేవక—జియ్యా! మేముమంచిపగ్గములతో నెన్నిమార్లు నురివేయించినను బగ్గములు దెగినవి మాత్రమ్మితమగాదు. ఈసారి యినుపసంకెలలఁ గట్టియున్నారము. ఇంక తెగుటకుఁ గారణము లేదు. మన్నింపుము. ఇదేమరల నెత్తెదము. (అని ప్రహ్లాదుని మానికి నెత్తి నురివేయుదురు. యినపసంకెల తుత్తునియలై క్రిందఁబడును. అందఱు నాశ్చర్యమ్ము నభినయింతురు.)

హిరణ్యా—(గద్దియడిగ్గివచ్చి) (స్వగతము).

ఉ. "త్రుంచితి వార్ధులన్ గదలమొత్తితి శైలతటంబులందు ద్రోబ్బించితి శస్త్రరాజిఁ బొడిపించితి మీఁదనిభేంద్రదంష్ట్రిఁ ద్రొక్కించితి ధిక్కరించితి శపించితి ఘోరదవాగ్నులందుఁ ద్రోయించితిఁ బెక్కుబాధలనిచ్చితిఁ జావఁడిదేమి చిత్రమో".

ప్రహ్లాద నాటకము.

(ప్రకాశము).

సీసమాలిక.

హిరణ్య— కాలాహితతులతోఁ గఱవంగఁ జేసినిన్
జంపంగఁ బంచితిఁ జావవైతి

ప్రహ్లాద— గరుడవాహనమున నరుదారు ఘనునకా
తుచ్ఛోరగంబులఁ ద్రుంచుటెంత

హిరణ్య— ఉడికించు నగ్నిలోఁ బడఁద్రోసి కాల్చినిన్
జంపంగ నెంచితిఁ జావవైతి

ప్రహ్లాద— తాపత్రయము లెల్లఁ బాపు ధీరునకున్నా
చిఱుతమంటలఁ జల్లఁ జేయుటెంత

హిరణ్య— విలయంబుగా భూరిజలరాశి ముంచినిన్
జంపంగ నెంచితిఁ జావవైతి

ప్రహ్లాద— కడగిఁ సంసృతివార్ధిఁ గడఁ జేయువానికిఁ
దెలియఁ గొంచెపువార్ధిఁ దేల్చుటెంత

హిరణ్య— పగమీఱ మదపుటేనుఁగుల చేఁ ద్రొక్కించి
చంపంగ నెంచితిఁ జావనైతి

ప్రహ్లాద— కరిరాజవరదుఁడై యరుదారువానికి
నీగజశక్తి మాయించుటెంత

హిరణ్య— వెగటుగా నసహావహా విషము ద్రావించినిన్
జంపంగ నెంచితిఁ జావవైతి

ప్రహ్లాద— అలభోగిరాజశయ్యాసుఁడౌ విభునకు
నీయల్పవిషము మాయించుటెంత

హిరణ్య— కడఁగి మాయల నెల్లఁ గల్పించి భయపెట్టి
చంపంగఁ బంచితిఁ జావవైతి

ప్రహ్లాద— ఇలలోని యెల్ల మాయలడంచువానికా
దనుజమాయలఁ ద్రిప్పుటన గ నెంత.

హిరణ్య— తే. గీ. ఎన్నివిధములనో నిన్ను హింసపెట్టి
చంపఁగాఁ బంపినను నీవు చావవైతి
ప్రహ్లాద— అసురనాయక నీకేల యజ్ఞభంగి
మాధవుని భక్తులకు నెందు బాధగలదె.

హిరణ్య—ఓరిదురాత్మా! ఎన్నివిధములనో నిన్నుఁ జంపనెంచితి. విఫలమనోరథుఁడనైతి. నీకేమైన మందు మంత్రము తెలియునేమిరా చావకుండుటకు ?

ప్రహ్లాద—అయ్యా! మందుమంత్రములేక యింత బ్రతికియుండుటకు సాధ్యమా ? నా మందు వినుము.

సీ. ఎల్లెడ సేవింపనుల్లసిల్లెడుమందు
మందులలో నెల్ల మంచిమందు
పోలుపారభవరోగములను దీర్చెడుమందు
మందులయజ్ఞత మాన్పుమందు
కడుఁ గొనియెందైనఁ గానంబడెడిమందు
వెదుకంగఁబనిలేక వెలయుమందు
పథ్యాపథ్యంబు పలుకఁ గోరనిమందు
వండకనూరకఁ బరగుమందు
తే. గీ. దనరు హరిపాదతీర్థంబు తప్పనింక
నొక్కయనుపానమును గోరకున్నమందు
అదియుఁ జెప్పెద నేమన్ని యడుగుదేని
సమ్మదము మీర తులసీదళమ్ము తండ్రి.

ఇంక నామంత్రమంటివా అదియుఁ జెప్పెద వినుము.

సీ. కమనీయ సద్గుణగణములకెల్ల నా
కర్షణమంత్రమై కాంతిమీఱు
భరియింపఁగారాని పాపసంతతికి ది
గ్బంధనమంత్రమై కదియునీదు

ఆనయంబు దుశ్చింతలను భూతతతికి ను
చ్చాటనమంత్రమై సడలఁజేయు
కామాదులగులోనఁ గదురుశత్రువులకు
మారణమంత్రమై మ్రందఁజేయు
తే. గీ. దానికి పునశ్చరణయును, దానములును
హోమమును జపమును శాంతియొకటి లేదు
రెండుమూఁడక్షరములలో నిండియుండు
నదియు మాధవయను మంత్రమమరవైరి.

హిరణ్యా—పాపకర్మా! మాధవ మాధవయని యూరక వదరెదవే? వైకుంఠమునంతయు వెదకివచ్చితినే, చిక్కియుండినఁ గుమ్మి చంపుచుంటినే? అప్పుడెక్కడనుండెరా? నిప్పుడెందున్నవాఁడురా?

ప్రహ్లాద—అయ్యా! ఎల్లకడలనున్నవాఁడు. నీయందు, నాయందు, చూచినపదార్థములయందు. ఇందున్నవాఁడందున్నవాఁడని చెప్ప నేల? ఎందుదలఁచిన నందున్నవాఁడు.

కం. "ఇందుగలఁడందు లేఁడని
సందేహమువలదు చక్రిసర్వోపగతుం
డెందెందు వెదకిచూచిన
నందందేగలఁడు దానవాగ్రణివింటే".

హిరణ్యా—(కోపమున) చూఁపగలవా వానిని? ఇందున్నఁజూపుము. పాడనూపెనా వానిని, వానితోడ నిన్నుఁ జించిచెండాడెద. (అని చేపట్టియాడ్చును).

ప్రహ్లాద—నను జూపమన నేల? నేనీస్థలమని చెప్ప నేల? నీ వేకొంకొమ్ము. నీ వేకనుగొమ్ము.

హిరణ్యా—దురాత్మా! ఇదె చూడుమీ ఖడ్గము. దీనిలో విష్ణువును జూపకున్న యిప్పుడే నీతలఁ దునుమాడెద, ఎందైననున్నాఁడా? ఈఖడ్గమునన్నున్నాఁడా? ఈసింహాసనమున నున్నాఁడా? ఈదివియనున్నాఁడా? ఈస్తంభమునన్నున్నాఁడా?

అనుబంధము 29.

ప్రహ్లాద—నీవడిగిన యన్నిటియందును, నింకనడుగఁబోవు నన్నిటియందునున్నాఁడు.

హిరణ్యా—చూపకపొమ్ము. చూపరాకుటిలమానసా! ఈస్తంభమున? (అని స్తంభమును జేతితో గట్టిగఁగొట్టును ఉఱుములు మెఱుపులు మహాధ్వనులు పుట్టును. మహాధ్వనితో స్తంభము రెండైపడును).

[ప్రవేశము: స్తంభము మధ్యమునను౦డి నృసింహమూర్తి]

హిరణ్యా—ఔరా! నీవా నారాయణుఁడవు? ఇప్పుడెందుఁ దప్పించుకొనఁగలవు? (ఇరువురు యుద్ధమాడెదరు. నృసింహమూర్తి హిరణ్యకశిపుని గడపపైఁ బరుండఁబెట్టి ప్రేగులాలిచి హారము వేసికొనును).

[ప్రవేశము: (శీఘ్రగమనమున) నలువైపులనుండి లక్ష్మి, ఇంద్రుఁడు, శచి, దిక్పాలురు, ఋషులు, నారదుఁడు, బ్రహ్మ, సరస్వతి].

అందఱు—(చేతులు జోడించుకొని భయమునభినయించి నృసింహుని వైపునఁజూచెదరు)

ఇంద్ర—దిక్పాలులారా! ఋషీంద్రులారా! ఇట్టిభయంకరాకారమెందును జూడము. పలుకరించుటకైన నుతించుటకైన సాధ్యముగాకున్నదే? ఎవ్వరీ నరసింహ హరిని మాటలాడింపఁగలవారు?

ఋషులు—ఎవ్వరికిసాధ్యమబ్బా! ఎవ్వరిచేతనుగాదు. ఇదేమాతల్లిలోకమాత రమాదేవి వచ్చియున్నది. ఆమెకైన సాధ్యమగునేమో?

లక్ష్మి—అయ్యలారా! నాచేతనుగాదు. నామనోహరునికిట్టియాకార మిట్టియాగ్రహ మెందెందు నెఱుఁగ. నేనిప్పుడు మాటలాడింపఁజాల.

ఇంద్ర—నారదా! నీవెప్పుడును రమారమణునొద్ద గానమొనరించి చనువుబడిసినవాఁడవు. నీవించుక యిపుడుమాటలాడింపరాదా?

నారదా—అబ్బా! యిదిగానమునకుకాలమా? మానమునిలుచునా? ఏమోయెప్పుడైన శాంతభావముతో నుండి యామహాత్ముఁడేనన్నింత వీణవాయింపుమన్న యటుమీఁటుచుంటిఁగాని నేనైమాటలాడించునంత చనువు నాకుఁగలుగదు. ఉండెఁబో నిట్టివేళనది పనికివచ్చునా? కాదు-నాచేతగాదు.

ఇంద్ర—ధాతా! నీవుకుమారుఁడవు. నీతల్లికాదనియె. నీకుమారుఁడు వలదనియె. నీకేల శ్రమ యీవలయునని యింతవరకూరకుంటిని. నీకింకఁదప్పదు.

బ్రహ్మ—దేవేంద్రా! కొంచమోర్చుకొనుఁడు. ఇప్పుడు సమయముగాదు. కొంచెము శాంతపడనిమ్ము.

అనుబంధము 40.

ప్రహ్లాద—(నృసింహుని సమీపించి) మహాత్మా! నాయెడఁగల యవ్యాజకరుణచేఁగదా నామాటదక్కించితివి. నీదర్శనమువలని ధన్యత నాజనకుని మరణమువలనఁ గలిగిన దుఃఖమునుసహితము మాన్పించె. శరణాగతరక్షకా! ఇదేనమస్కరించువాఁడ (అని నమస్కరించును).

నృసింహ—కుమారా! లెమ్ము. నీభక్తికి సంతసించితి. (అనితలపైఁజేయిపెట్టును).

అందఱు—(కరతాళధ్వనులొనర్చి మంగళము పాడుదురు).

—) ప్రహ్లాదనాటకము సమాప్తము. (—

అనుబంధములు.

అనుబంధములు.

1. రంభ — రాగం - బేహాగ్ - ఆదితాళము.

వింతాయెగ - వినగ సంతసమాయెనుగా
దేవేంద్రా సంతసమాయెనుగా సురనాథా
అసంగెనుదేవారి బెడిదపుందపమునంగూడి వడిప్రాణంబెడబాసి ॥విం॥
మనసుననానందంబును మిగులంగనీవొంద దనుజుండుమృతిం జెందె ॥విం॥

2. లీలావతి — రాగం-జంజూటి రూపకతాళము.

కటకటకటా నన్నెవ్వరు కావరాదుగా।
కుటిలతతో నీచాత్ముండు గోడువెట్టఁగా ॥కట॥
అనాథనై యున్న నను మనసులోనను।
కనికరమే గణింపక కడంగ తెచ్చెగా।
మనంజాల బాపమింత మహినినుండ నే।
తనరంగా నన్ను బ్రోచి దయజూడరే ॥కట॥ ॥౧॥
అరణ్యమందెవ్వరునాదరంబున।
గరుణించినన్ను నేఁడు కాపాడరారే।
విరోధ మెంతయో పెంచినాఁడుగా।
ధరలోన నింతపాప కార్యమున్నదే. ॥కట॥

3. నారదుఁడు — గేయము.

మురాదిదానవ విరామ కేశవ పరాత్పరాభవ మోచనా।
హరాదివంద్రిత ధరాధినాయక వరాంబుజాతవిలోచనా॥పల్ల॥
అపారనిస్తుల కృపాకరాభక్త పాపతతి విచ్ఛేదనా।
విపాకకారణ విపక్షనాశన సుపావనామధుసూదనా ॥పల్ల॥
ధినాధిపాబ్జన యనారమావర వినాయకాంచిత వాహనా।
ఘనాఘనాంచిత వినీలవిగ్రహ సనాథలోకవిమోహనా. ॥పల్ల॥

4. లీలా — రాగం-కాంభోజి ఆదితాళము.

తాపసపుంగవమా వింటికాదే।
పాపమొనర్చెను బాకవిరోధి ॥పల్లె॥
ఇంతయుఁగ్రూరత నెంచకయీలాగున।
పంతముతోనిటు బాధలఁజేసె ॥పల్లె॥

నార — ఈసతియాడినదే నిక్కమౌనె।
వాసవయింతటి పాపముకలదె ॥పల్లె॥
ధీరపతివ్రత యీరమణీమణి।
వైరముసేయఁగఁ గారణమేమీ ॥పల్లె॥

ఇంద్ర — మౌనికులాభరణా యీలతాంగి।
నెనిటుతెచ్చుట నేరమెచెపుమా ॥పల్లె॥
వైరములేదీగర్భ బాలుఁడుక్రూరుఁడని।
కోరితినిమె కుమారువధింప. ॥పల్లె॥

5, విష్ణు — రాగం-హిందూస్థానిజంజూటి రూపకతాళం.

మౌనులార వానికిఁక మంచికాలమిప్పుడు।
మంచికాలమిప్పుడు కొంచెమట్టులుండనీ ॥పల్లె॥
ధాతయొసంగినవరముల్ తలఁపవలదెనామదిలో।
మాతుఁగాకముందువీని జోలియిప్పుడేటికి।
జోలియిప్పుడేటికి నే తాళవలయునూరక. ॥పల్లె॥

6, ఇంద్రుఁడు — రాగం-సావేరి రూపకతాళము.

శ్రీవాసుదేవా మాధవా కావావెదాసుని।
భావంబునందు నిన్నునేవేళ నెంచెద ॥పల్లె॥
నీపాదనీరజాతముల్ జూపవెకూరిమిఁ।
గాపాడ వేదయాకరా యాపన్నరక్షకా. ॥పల్లె॥

7. విష్ణు — రాగం-హిందూస్థాని-మోహనకల్యాణి రూపకతాళము.

ఓసురగురుసురవరులారా వలదింక మనమునశంక ॥పల్లె॥
ఆతురమునఁదలకఁగనేలా చనుడింక మీపురివంక।

యిదిభరమనితలఁపకుఁడయ్యా హితులారాస్థిరమతులారా।
మదిలోనఁజింతమానుండు పోయిమఱిరండు యింతచననిండు
మీమదిలోపెతపోనిండు. ॥పల్ల॥

8. లీలా—రాగం-బేగ్ ఆదితాళము.

రాకాధీలోలా నాబాలా రాజితగుణజాలా ॥పల్లవి॥
కాలియుండెలు ఘల్లునమ్రోయ బాలారమ్మిందు।
బిరబిర బాలారమ్మిందు బాలారమ్మిందు
తనయా లీలగనుఁగొందు ॥పల్ల॥ ౧
తంతటనందెలఁ తాళనువేసి యిటురా రాపుత్రా
గునగున నిటురా రాపుత్రా ఇటురారాపుత్రా।
తనయా హేమాంచితగాత్రా ॥పల్ల॥ ౧
రామకృష్ణకవి రత్నముఁబ్రోవఁ దామసమింకఁ।
దగదురా తామసమింక తామసమింకఁ।
తనయా తనుజితమానాంక. ॥పల్ల॥

9. లీలా—శ్రీరాగం-రూపంతాళము.

సుకుమారా గుణశాలీ అకలంకానసలాలీ ॥పల్లవి॥
మదనసమాంచితరూప మానితనిర్జితపాపా।
నిదురపో చిటిపాపా నేపాడెదనిదుజోజో ॥పల్ల॥
జోజో ముఖజితచంద్రా సురచిరభోగజితేంద్రా।
జోజో తేజస్సాంద్రా శుభకరతనుఘనజోజో ॥పల్ల॥
లాలిసద్గుణజాలా లసమానాశ్రితపాలా।
లాలికవి రామకృష్ణ లాలితసురుచిరబాలా. ॥పల్ల॥

10. ప్రస్తావ—రాగం-శంకరాభరణం-ఆదితాళము.

నారాయణభజ నంబు ధరలో సారంబైనదిగా ॥పల్లవి॥
నోరారంగనుజేయఁగరాదే సారంబైనదిగా ॥అను॥

పగలును రాతిరి మానక యుండ భజనము జనులారా।
మిగుల సంతసంబుగు మదిలోనను వగవక చేయండీ జనములీ ॥పల్ల॥
వింతగు భక్తిని భజనమొనర్చెదు వేగమె కేశవుని।
సంతసమారఁ జింతలు దీఱ సల్పుఁడు మీ మదిలో జనములీ. ॥పల్ల॥

11. ప్రహ్లాద — రాగం. బేహాగ్. ఆదితాళము.

నాకన్నులారఁగాను నేనిన్నెందుఁ జూతునో।
నిన్నెందుఁ జూతునో నేనెన్నాళ్లు కాతునో. ॥పల్ల॥
భూరిదయమించి చెన్నారననుం గాంచి।
నేరములన్నెంచి యొశౌరీ రమాధవా ॥పల్ల॥ ౧
బాలకుండటంచు నేపాపమెఱుఁగనంచు।
చాలదయ రావించి పాలింపు కేశవా ॥పల్ల॥ ౨

12. ప్రహ్లాద — రాగం. సురటి. ఆదితాళము.

మానసంబున కానందమాయె।
ఆనందమాయె బ్రహ్మానందమాయె ॥పల్లవి॥
కోరికోరి చేపిలువ నారాయణా యన్న నామంబె చాలు ॥పల్ల॥ ౧
హరినారాయణు దురితనివారణు।
గరుడశతాంగుని స్మరణంబు మీఱ. ॥పల్లవి॥

13. ప్రహ్లాద — రాగం బేహాగ్. ఆదితాళము.

జగములో దైవమీవే యీజగములో।
మిగుల వెదకి కనుఁగొంటి మురారీ।
వగలనడఁచి పరమానందమొసఁగఁ ॥పల్ల॥ ॥జగ॥
చింతలఁ బాసితి జేరఁగ వచ్చితి।
సంతసమారఁగ నీకడ కిపుడే।
సంతోషమారంగఁ గాపాడు శ్రీహరీ ॥పల్ల॥ ॥జగ॥
నీదయ నాపై నిండగ నెపుడును।
ఖేదము గల్గదు మానసమునకున్।
ఆదరమారంగఁ బాలింపు మాధవా ॥పల్లవి॥

14. ప్రహ్లాద — రాగం-కాఫి-ఆదితాళము.

సారసాక్షనీ చరణకమలముల్ చేరికొలుతు శౌరీ శ్రీరమణా ॥సార॥
వైరివిదారీ పాపహారీ క్రూరదనుజవైరీ శ్రీరమణా ॥సా॥
కమలచరణా కాంతకరుణా వినుతచయ హరణా
విమలధామా వినుతనామా కమలావరనామా శ్రీరమణా ॥సార॥
సామజపాలా సద్గుణజాలా కామితబహులీలా
రామకృష్ణకవి రక్షణశీలా సామగానలోలా ॥ శ్రీరమణా ॥సా॥

15. ప్రహ్లాద — రాగం-కాపీ-ఏకతాళము.

దీనార్తిపాలనా శ్రీనాయకా
శ్రీనాయకా హరి శ్రీనాయకా
మీనావతారా మానాయకా॥
వేదాంతవేద్యా కేశవా దామోదరా
నిత్యాదరా వనజోదరా
నీదాసుఁడను బాలింపుమా సాదరంబున
పాదాంబుజంబులఁ భక్తిమెయిఁ
మోదంబు మీఱఁగ మ్రొక్కెదనే ॥ శ్రీనాయక॥

16. ప్రహ్లాద — రాగం-కాఫి ఎకతాళము.

మన్నించికావవే దేవా కరుణించిచేకొనిమనవి
సేవించివేఁడెదమునిన్నుఁ బాలించియీయఁగదే భక్తి ॥పల్ల॥
నీ సమానదైవమువెందుఁ గన రమారమణనన్నిందు
నీ కుమారుఁడనిసొంపొందు కరుణా కరుణమ్మానకో
గోవిందా కలిత మానితాశ్రితబృంద. ॥పల్ల॥

17. ప్రహ్లాద — రాగం-నాథనామక్రియ ఆదితాళము.

కమలనయనశౌరీ కలుషహార కమలనయన
కమలవాసినీ కాంతమునివరా వనఘునదయాకర ॥పల్ల॥

సుర పాలనమనసిజ సుందరమాధవసదా
నీ లీలను మనసునఁగొని చూచుదుము కదా
శ్రీలోలాశ్రితవారరంజన ॥కమలవాసినీ॥
నినుఁబాయనిభక్తి నుతింతుఁగదా గిరిధరా
నారాయణాధరాధారా దానవహరా
మాయాతీతగుణాంచితాహరి ॥కమలవాసినీ॥

18. ప్రహ్లాద—రాగం-మాండ్ రూపకతాళము.

కలుషహరణ భువనభరణ జలజచరణ రా
దళితదానవ రా కలితసజ్జ రా జలజనయన రా ॥పల్లి॥
దినాధిపతి చంద్రమా దివ్యలోచనా
అనాథరక్షకా మాధవా హరియోచనా
ప్రణుతపాలన రా వినుతసద్గుణ రా మనసిజపిత రా ॥పల్లి॥
కరీంద్రఘన రక్షణా సురపవందితా
సురారిహరా రామకృష్ణ సుకవివందితా
గరుడగమన రా నిరతపావన రా దురితమథన రా. ॥పల్లి॥

19. రాగం-కేదారగౌళ రూపకతాళము.

ప్రహ్లాద— తలఁపుమానఁగ తండ్రిసాధ్యమే దానవారిపేరు
మలఁగియొందు మానసవీధిని వెలసియుండగ విడవకుండగ.

లీలా— ఏలచేయఁగ నింతకోపము చాలుఁబ్రాణనాథ
బాలుఁడు వేఱేపాపమెఱుంగడు మేలుగల్గునె బాలకుఁజంపఁగ

హిరణ్య— వైరిగాకవాఁడుపుత్రుఁడే వారిజాక్షిక్రూర
యూరకయింత వోరిదికొంటిని నోరువజాలనేనూరకుండుమీర

ప్రహ్లాద— అమ్మయిదేటికినడ్డముపల్కెదు సమ్మతిజెందుము చంపఁగరా
నిమ్ముగ శ్రీహరియే గలడేటికి నమ్మలింపఁగ నూరకుతల్లీ.

హిరణ్య— కావరమంతయుఁగానగనయ్యెనె యేవగమాఁచుదునీ
తులువర్ దేనివీఁ వధింపకయుండిన భూవలయంబునఁబోవు
నాకీర్తి.

లీలా — మానుము నేటికినీ నెత్రికోపము సూనుఁడు బాలుఁడు శుద్ధుఁడుగా
ప్రాణనాథ-వైరముచూపకు నెనుచేసెద వానికిబోధ.

20. హిరణ్య — రాగం-కాఫీ ఏకతాళము.

విడిపింపు తలఁపోసి నీనిమతముఁ
విడకున్న నీనిఁజంప విధియింతుదిక్కుముగఁ
బహురాని బాధలింకఁ బడఁజేయువాఁడసతి. ॥పల్లి॥
భామరో నీకు కొడుకుండంగా
వలెసనినీమానసమునఁదలచితివే
తామసము మానవే దండించి
బోధించి వేధించి బాధించి సాధింపవే.

21. లీలా — మోహనకల్యాణి చాపు తాళము.

మానుమునాయనా యీమతము కానవెతండ్రికొమర్మతము
బాలకయాతఁడు తాళఁడుకోపము చాలునుపాపమగున్.

22, హిరణ్య — రాగం-శుద్ధబంగాళ ఏకతాళము.

నాతోసరిపోర యెరీవిపుల్ ధరానోక్తి
నన్ను గొల్వంగా హరబ్రహ్మముల్ కడున్ రారోరి.
నాకంటె వేఱొక్కనాథుఁడున్నాఁడెయీలోకము లేలన్
ఆకులతనుజెందు ఘననాకవాసులెందు
నాకుదాసులై నతులొనర్చుచున్నారే. ౧
ఎక్కువమాటల నేటికినాడఁగ దక్కవుసుమ్మా
యెక్కడనెపుడైనహరి నెంచినంతలోన
చక్కాడెదనీఁ యుక్కడంతుఁపోరా.

23. కాలనా — రాగం-మాండ్ ఆటతాళము.

ఓరీ దురాత్మావిరోధంబు తగునా
పోర చూపు వధియింతుఁగదరా
పర్వతమునుండి పడద్రోతుఁగదరా.
మూఢా యింకైనన్ మురారి వదలరా

విడకున్న నీ ప్రాణమెపోవురా
గాఢముగాఁ గూపమునన్ బడెమురా.

24. ప్రహ్లాద — రాగం-కాఫీ రూపకతాళము.

వాసుదేవా పీతాంబరా పతంగవాహనా
శ్రీసతిపతీ చిత్రవర్తనా ||పల్లవి||
దేవదేవా జనార్దనా దినేంద్రలోచనా
భావనాతీతా భద్రదాయకా ౧
నారాయణ దామోదరా నగారిపాలనా
శౌరిగోవిందా శంభుసన్నుతా ౨

25. నారద — రాగం-పీలు చాపుతాళము.

వారణ తారణ కారణభూరమా నాయకా పురందరపోషణా
వినుతరతీ ధన జనకా శౌరి ఘనగదాధారకా భూరమా
నరకమలాలయా భామా నాథా నిరంతర పావనాభూరమా.

26. రాగం-సావేరి ఆటతాళము.

లీలా— రాగతనయా బిరానకుమారా
నేరమెల్లను దయన్ నీవు మన్నించరా ||పల్లవి||

హిరణ్య— అయ్యోనా నేరచేమందునింక
నెయ్యమంతా నీకేనిన్
అయ్యో నేఁడనిన్ వేగబోర్వఁగా
నంపితినెకొంచమైనం గరుణలేకహా

లీలా— అన్నప్రీ ముద్దుమోమ మండమూరి నేన్నుఁడింకన్ జూచుదాన
నన్నుఁ బ్రోవంగ మాయన్నయిందె
నాయనా రాగదే నామది చెలంగఁగా.

27. ప్రహ్లాద — రాగం-సావేరి రూపకతాళము.

శ్రీవాసుదేవా మాధవా కావావేవాసుని
భావమునందునిన్నునే నేవేళ నెంచెద. ||పల్లవి||

నీపాదనీరజాతముల్ జూపవేకూరిమిఁ
గాపాడవేదయాకరా యాపన్నరక్షకా

28. హిరణ్య — రాగం-ఇంగ్లీషునోటు.

పోరాపాపీ బుద్ధివిహీనా క్రూరాచారా మదాస్పదా
తిరునుమదమింక నెమటనిలువకుర తెగనఱికెదరా వద వద
విరోధినెంచెదె వీఁడివయ్యోపె దురాగతంబని తోఁచదురా
హరిహరీయను నారదికూతలుదురుద్యమంబునఁద్రోయకురా
సురారిశేఖరుల్ కరాళరీతిగా బిరానవచ్చియా
దురాత్మజంపుఁడీ కరుణింపఁగ దఱిగాదు.

29. శారద — రాగం-శంకరాభరణం ఏకతాళము.

తలపరేజనులు హిరణ్యకశిపుని దైవముగాఁగ
అలఘువిచారుని అంచితధీరుని ఆశ్రితమందారు
[illegible]యుండుకో ఆహరుఁడెందఁకో మనహిరణ్య
కశిపుఁడె పురుషోత్తముఁడని పూజించినకడుపుణ్యంబేపారు

30. ప్రహ్లాద — రాగం-లతాంగి చాపుతాళము.

ఆ హరియేపరదైవమాహరియే॥మారయధారుణిలోన ॥పల్లవి॥
దేహములన్నిటియుంచి తెలివింతగలవారు
దినదినమునుగొల్వాదే [illegible]హరియే॥ ॥అను॥
పరమాదరమున భక్తులనెల్లను నిరతంబుఁబ్రోచుఁగదా
హరిహరియనినామ స్మరణంబు సలిపిన
కరుణించురామకృష్ణ కనిపించుఁడా శ్రీహరియే-మాహరియే

31. ప్రహ్లాద — రాగం-కేదారగౌళ రూపకతాళము.

దయ యేపారఁగా భవతాపముపో మమ్ముఁ
గాపాడరావే శ్రీహరీ
నేను మాపాలనికృపజూపుమఁ పాపములెల్ల బాపవే ॥అను॥
ఘనవిలాసము మీఱఁగాఁగల కాలమున్నదుభక్తితో
నినుభజించెదుతారమో వర నీరజాయతలోచనా

దీనము చేయుదు మెంతయున్నది దీటనీదగు సేవలన్
కనికరంబు చెలంగఁగా మముఁగావరావె రమాధవా.
మన మానందముఁ జెంది జానారఁగా దయరానియువే
కరుణానిధీ.

32. ప్రహ్లాద — రాగం-అసావేరి ఏకతాళము.

నీసరి యెవరున్నారు హరీ యిల
కరుణతోడఁ నాశ్రితులఁ గావఁగా ||నీ సరి||
సరసిజాసనాద్యమరవందితా
దేవసన్నుతా దినమణినయనా
బ్రోవఁగ రావే యనువరా
భావమందునిం దలంతు నెప్పుడున్
శ్రీవరా మహా దేవపూజితా.

33. బాలకులు — రాగం-కాఫి ఆదితాళము.

కరుణాలోకా వర శ్రీలోలా మముఁ బాలింపవే దేవపాలా
ఉచితాలాపములను లాలించి మముచాల కృపను గావరా దే
నీనామకీర్తనల్ నిరతంబు భక్తి చే మానసమునం దునించి
యానందమారఁగా నందంబు మీఱఁగా యేనాఁడు నినుగొల్చు
వారమో వర శ్రీనాథ దయమీఱఁ బ్రోవవే

34. ప్రహ్లాద — రాగం-కాఫి రూపకతాళము.

మురవైరి పాపహరా రావే ననుఁగావఁగా
సరసిజభవ హరముఖసుర సన్నుతవర నామహరీ ||శ్రీ||
స్వాంతములో నినుఁ సన్నుతులన్ జేయుచుండన్
వింతగా నీతనువున్ వేగ తులన్ గనుచుండు
చింతలం బాపవేయో శ్రీహరి నిన్ను గొందున్
ఎంతయో భక్తి నినే నెపుడున్ నీ కథవిందున్
వంతలు దీఱఁగ వాక్కులీడేరఁగ జేరఁగ శ్రీరమణా

35. హిరణ్య — రాగం-మధ్యమావతి ఆదితాళము.

కడమాటయిదొక్కటికాసిరా
విడిచెదొ లేదో విష్ణునిచింతా ॥పల్లవి॥
కడికండలుగా గావించెదనీ
వడలిచావఁగా నూరినెంచితివా
పిడుగులనడచెద మెడవిఱచెదరా
పొడిచెదనేనిమ్మెడ నే కనరా

36. ప్రహ్లాద — రాగం-గౌరీమనోహర ఆదితాళము.

శ్రీవారణా పీతాంబరా ప్రీతిఁగావవే మాతల్లిని ॥పల్లవి॥
ఎల్లవేళ నిన్నెంచువాఁడనే మల్లసిల్లమాతల్లిఁగావవే ౧

37. ప్రహ్లాద — రాగం-సారోజ ఆదితాళము.

గోవిందదామోదరా నారాయణ
వనజాక్ష శ్రీనివాస ॥గోవింద॥
శ్రీమానాయక కామితదాయక
ప్రేమానుసంధాయక ॥నారాయణ-గోవింద॥ ౧
వేదవినోదన సాధుప్రసాదన
మాధవ మధుసూదనా ॥వనజాక్ష గోవింద॥ శ్రీనివాస॥గో॥ ౨

38. బాలకులు — రాగం శంకరాభరణం ఆదితాళము.

కోరిభజింతుము గోవిందుఁ మదినారాయణునిముకుందుఁ
నీరజనేత్రుని సారసనాభుని వారిజకన్యకానందుఁ
మానసమునందు మానానిభక్తివర దీనాది
హరణాభ్యాసుఁ శ్రీనివాసుఁ జ్ఞానభాసుఁ మీనాది
రూపవిలాసుఁ కరుణానందమనో వికాసుఁ ॥కోరి॥

39 హిరణ్య — రాగం-బిలహరి ఝంపెతాళము.

చూపఁగాగలవెమో శంతహరిని ॥పల్లవి॥
చూపకుండువునుమా పాపాత్మకా ॥అను॥
ఆనాఁడువైకుంఠ మంతయుఁ వెదకితిని

కానరావా యెనా కలుషాత్ముఁడు
హీనుఁడౌ మాధవుం డెటుపోయెఁ జెప్పరా
యేనాఁడు చేరెరా యెందుండెరా
దీనుఁడై మానముం దిగనాడిచనినవాఁ
డేనాటి దైవమురా యిటులాడఁగా .

40. ప్రహ్లాద—రాగం-అభేరి ఆదితాళము.

ధరలోనఁ గలడె నీసరిదైన మరరే
సరసీజలోచనా సలలిత యోచన. ॥ధర॥
అరుదారఁగరుణించి పరిపాలింపగరాదే
పరమేశ రమావరసుస్థిరకరుణన్ బరమాదరణన్
వినయంబు నిండారఁగ నిను వేడు కొనుఁవాడ
మనసారఁగ వినిసదయ మనుపంగను రావె
నను బ్రోవం గనువేఁక ఘనుఁడెవ్వడున్నాఁడు
వినిపించెదనా మనవిన్ వేగన్ వినుమా రామకృష్ణనుత.

మంగళం. రాగం—చక్రవాకం ఆదితాళము.

శ్రీవరా మునివినుతా శ్రితపరిపాలన నిగమకళా
దేవానందనా ధీరవినుత మంగళం
నీ అనుపమకరుణను నే వినుతిసలుపగలనా
యినశశివరనయనా ఘనా శ్రితాసనాధనా
జనార్దనా ఘనారినిచయ వినాశనా.
శ్రీలోల మముకరుణను పాలింపు తగమనువులనాలించి
సుఖవనధిని దేలించి మించీ రామకృష్ణాపాలా.
మంగళంమగు శ్రీవరా మునివినుతా॥

Printed at the Rama Vilasa Press, Bellary.